జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 22, మే 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## తెలంగాణలో మళ్లీ పాసుబుక్కుల గోస

(అన్వేష్)



హైదరాబాద్: తెలంగాణ రైతన్నకు మళ్లీ అప్పటి విత్తనాల అవస్థలు షురువయ్యాయా? ఈ చిత్రం ఇచ్చే సమాధానం అదే! ఆందోల్ మండలం జోగిపేటలో జనుము, జీలుగ రాయితీ విత్తనాల కోసం రైతన్నలు మండుటెండల్లో నిల్చున్నారు. అయితే ఎండవేడికి తాళలేక.. వారు తమ పాసుబుక్కులను క్యూలైన్లలో ఉంచిన వైనం, సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తోంది. గతంలో తెలంగాణలో విత్తనాల కోసం సరిగ్గా ఇలాంటి విషాద దృశ్యాలే దర్శన మిచ్చేవి. మళ్లీ ఇప్పుడు అలాంటి విచారకర దృశ్యాలు కనిపించడం రైతాంగం దుస్థితికి నిలువెత్తు నిదర్శనంలా మారింది. అప్పట్లో ఈ దుస్థితిని ఎండగట్టిన కాంగ్రెస్ పార్టీనే ఇప్పుడు అధికారంలో ఉండటం విశేషం!

## ఏబీకి పోస్టింగ్‌పై
# మళ్లీ హైకోర్టుకు

- అపీలుకు వెళ్లాలని జగన్ సర్కారు నిర్ణయం
- క్యాట్ తీర్పును లెక్కచేయని వైనం
- కోడ్ అమలులో ఉన్నా సీఎం ఎలా ఆదేశిస్తారు?
- కోడ్ సమయంలో సీఎంకు ఫైలు ఎలా పంపిస్తారు?
- అప్పుడే ఎందుకు అపీలుకు వెళ్లలేదు?
- జగన్ విదేశాల్లో ఉన్నప్పుడు నిర్ణయాలా?
- ఏబీకి పోస్టింగ్ ఇవ్వకుండానే రిటైర్ చేయించడమే జగన్ లక్ష్యం








(మార్తి సుబ్రహ్మణ్యం)

అనుకున్నదే జరుగుతోంది. సీనియర్ ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు పోస్టింగ్ ఇవ్వకుండా వేధిస్తున్న జగన్ సర్కారు, తన కక్షసాధింపును కొనసాగిస్తోంది. ఆయనకు తక్షణం పోస్టింగుతోపాటు, నిలిపివేసిన జీతభత్యాల బకాయిలు కూడా చెల్లించాలని క్యాట్ ఆదేశించింది. క్యాట్ తీర్పు కాపీని ఏబీవీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి అందచేసి, తనకు పోస్టింగ్ ఇవ్వాలని లేఖ రాశారు. అయితే దానిపై జవహర్‌రెడ్డి తక్షణం నిర్ణయం తీసుకోకుండా, దానిని సీఎం జగన్‌కు పంపించారు.

దానితో ఏబీవీకి అనుకూలంగా క్యాట్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టుకు వెళ్లాలని జగన్ సర్కారు నిర్ణయించింది. ఆ మేరకు హైకోర్టులో వేసిన పిటిషన్‌పై ఈనెల 23న విచారణ జరగనుంది. అది ఎలాగూ మరికొంతకాలం సాగుతుంది. ఈలోగా ఏబీవీ ఈనెల 31న రిటైర్ కానున్నారు. అంటే ఏబీకి పోస్టింగ్ ఇవ్వకుండానే రిటైర్ చేయించాలన్న జగన్ లక్ష్యం నెరవేరినట్లే. ఒకవేళ హైకోర్టు ఏబీవీకి అనుకూలంగా తీర్పు ఇస్తే, దానిని సుప్రీంకోర్టులో సవాల్ చేయడం ఖాయం. ఆ కోణంలో చూసినా ఏబీవీ సర్వీసు పుణ్యకాలం తీరిపోతుంది.

డీజీపీ స్థాయి అధికారి ఏబీ వెంకటేశ్వరరావుపై, జగన్ సర్కారు వేధింపుల పరంపర విజయవంత ంగా కొనసాగుతోంది. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా, రెండుసార్లు సస్పెండ్ చేసిన ఏబీవీ క్యాట్‌తో సహా అన్ని కోర్టుల్లోనూ విజయం సాధించారు. అన్ని కోర్టుల్లోనూ జగన్ సర్కారుకు వ్యతిరేక తీర్పులే వచ్చాయి. ఏబీకి వ్యతిరేకంగా ఏ ఒక్క ఆధారం కూడా సమర్పించలేక చేతులెత్తేసిన జగన్ సర్కారు, కోర్టు కేసులను వాయిదాలతో విజయవంతంగా సాగదీసింది.

తాజాగా క్యాట్ సైతం ఏబీపై చేసిన అభియోగాల్లో పస లేనందున, ఆయనకు వెంటనే మిగతా.. 2లో



### బెంగళూరు రేవ్ పార్టీ వెనుక
## ఏపీ మంత్రి కాకాణి మాఫియా

- కాకాణి పాస్ పోర్టు అక్కడ ఎందుకుంది?
- అంతర్రాష్ట్ర మాఫియాతో కాకాణికి సన్నిహిత సంబంధాలు
- ఫామ్ హౌస్ యజమాని గోపాల్ రెడ్డి మన కాకాణికి అత్యంత ఆప్త మిత్రుడు
- 518 మంది ఎమ్మెల్యేలుండగా కాకాణి స్టికర్ తో ఉన్న కారు, ఆయన పాస్ పోర్టే రేవ్ పార్టీలో ఎందుకు దొరికాయి
- నేరం చేసిన ప్రతి సారి బుకాయించడం కాకాణికి అలవాటే
- సంఘవిద్రోహ శక్తులతో చేతులు కలిపిన కాకాణిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది
- అంతర్రాష్ట్ర సమస్యగా పరిగణించి ఈ ప్రమాదక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి
- మాజీమంత్రి, పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు :
కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లోనే బెంగళూరు శివారులో రేవ్ పార్టీ జరిగింది. గోవర్ధన్ రెడ్డి మాఫియా గ్యాంగే రేవ్ మిగతా.. 2లో






## నాలుగో సింహం నిద్రపోతోందా?

- మాచర్లలో ఎమ్మెల్యే పిన్నెల్లి దౌర్జన్యకాండ
- ఈవీఎం పగులకొట్టిన తెగింపు
- ఖాకీలు కళ్లుమూసుకున్నారా?
- అక్కడ ఉన్న ఐజీలు ఏం చేస్తున్నట్లు?
- వారిపై కొరడా ఝుళిపించరా?
- పిన్నెల్లిపై అనర్హత వేటు వేయరా?
- ఈసీ ఇంకా కళ్లు తెరవదా?
- డీజీపీ చర్యలు తీసుకోరా?

4 లో



### పారిశ్రామిక అభివృద్ధిలో
## ప్రపంచంతో పోటీ పడాలి

- పారిశ్రామిక పాలసీలను పూర్తిస్థాయిలో రూపొందించాలి
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్:
పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడేలా విధానాలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు సంబంధించి మంగళవారం అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి తీసుకోవాల్సిన నూతన విధానాలపై పలు సూచనలు చేశారు. గత సమీక్షా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, పనుల్లో పురోగతికి సంబంధించిన వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. టెక్స్ టైల్స్‌కు మిగతా.. 2లో



### వచ్చే నెల 5 నుంచి 11 మధ్య రాష్ట్రంలోకి
## నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్, మహానాడు:
వచ్చే నెల 5 నుంచి 11వ తేదీ మధ్య రాష్ట్రాన్ని నైరుతి రుతుపవనాలు తాకనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ ఏడాది నైరుతి గమనం సానుకూలంగా ఉండటంతోపాటు ఈ నెలాఖరునే కేరళను తాకనున్నట్లు వివరించింది. అక్కడి నుంచి రాయలసీమ మీదుగా తెలంగాణ చేరుకోవడానికి కనీసం ఐదారు రోజుల సమయం పడుతుందని చెప్పింది. మహాసముద్రాల ఉపరిత ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులీ సానుకూలంగా ఉండటంతో ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదవుతుందన్న అంచనాలున్నాయి.




## హేమ రేవ్ పార్టీలోనే ఉంది

- తేల్చేసిన బెంగళూరు కమిషనర్ స్పష్టీకరణ
- రాడిసన్ అనుభవంతో బెంగళూరుకు మారిన రేవ్ పార్టీ
- లేనంటూ అడ్డంగా వాదించిన హేమ

బెంగళూరు:
ఇప్పటిదాకా తనకేమీ తెలియదని ఆస్కార్ లెవల్లో నటించిన తెలుగు సినీ నటి హేమ ఇప్పుడు అడ్డంగా దొరికిపోయింది. హేమ "సన్ సెట్ టు సన్‌రైజ్" పేరిట, బెంగళూరు ఫాంహౌజ్‌లో నిర్వహించిన రేవ్ మిగతా.. 2లో

### జవహర్ రెడ్డి, రాజేంద్రనాథ్ రెడ్డి, సీతారామాంజనేయులు
## కనుసన్నల్లో దాడులు

- కేంద్ర ఏజెన్సీలతో రాష్ట్రంలో హింసాత్మక ఘటనలపై విచారించాలి
- మాచర్లలో టీడీపీ కార్యకర్త గొంతు కోసి నడిరోడ్డుపై చంపారు
- రాష్ట్రంలో ఎన్నికలకు ముందే 100 హింసాత్మక ఘటనలు జరిగాయి
- వైసీపీ నేతలు హింసకు పాల్పడుతున్నా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు, కేసులు పెట్టలేదు
- సిట్ లోతుగా దర్యాప్తు చేసి అసలు కుట్రదారులను బయటపెట్టాలి... కటకటాల్లోకి పంపాలి
- టీడీపీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్



మంగళగిరి,మహానాడు:
మాచర్లలో టీడీపీ కార్యకర్త గొంతు కోసి నడిరోడ్డుపై చంపారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందే 100 హింసాత్మక ఘటనలు జరిగాయి. వైసీపీ మిగతా.. 2లో

### ప్రభుత్వం నడపడం
## పెద్ద టాస్కే
రఘురామకృష్ణం రాజు

7 లో





3 లో

బొత్స రాజీనామా?

మూడు రోజుల్లోనే వరి ధాన్యం రైతుల ఖాతాల్లో నగదు



3 లో

### ఇది తెలంగాణ
## దశాబ్ధి!

4 లో

పది వర్శిటీలకు ఇన్‌ఛార్జ్ వీసీలుగా ఐఏఎస్ అధికారులు

3 లో



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
2
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 22, మే 2024

### జవహర్ రెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి, సీతారామాంజనేయుల
# కనుసన్నల్లో దాడులు

(మొదటిపేజీ తరువాయి..)

నేతలు హింసకు పాల్పడుతున్నా పోలీసలు ఎటువంటి చర్యలు తీసుకోలేదు, కేసులు పెట్టలేదు. తప్పనిసరి కేసులు నమోదు చేయాల్సి వస్తే నామమాత్రపు కేసులుపెట్టారు.

సీఎస్ జవహర్ రెడ్డి, అప్పటి డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటిలిజెన్స్ అధికారి సీతారామాంజనేయులు కనుసన్నల్లో దాడులు జరిగాయి. సిట్ లోతుగా దర్యాప్తు చేసి అసలు కుట్రదారులను బయటపెట్టాలని.. టీడీపీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో మాట్లాడారు.

నామమాత్రంగా కాకుండా లోతుగా దర్యాప్తు చేసి అసలు కుట్రదారులను బయటపెట్టి కఠినచర్యలు తీసుకోవాలి. ఎన్నికల కమిషన్ ఈ అరాచకాన్ని గుర్తించి అధికారులు బదిలీ చేసింది... లేదంటే ఎన్నికలు సజావుగా జరిగేవి కావు. కొంత మంది పోలీసు అధికారులు వైసీపీతో లాలూచి పడ్డారు. దాని ఫలితే రాష్ట్రంలో హింసకు కారణం ... దాన్ని మానిటరింగ్ చేసింది సీఎస్, మాజీ డీజీపీలు. పలువురు పోలీసుల అధికారులను ఎన్నికల కమిషన్ ట్రాన్ఫర్ చేసినా అధికారుల్లో మార్పురాలేదు.

ప్రధాని, కేంద్ర హెూంమంత్రి రాష్ట్ర ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని వైసీపీ అవినీతిని ఎండగట్టారు. ప్రజల నుండి అనూహ్యా మైన స్పందన వచ్చింది. దీంతో ఎన్నికల్లో గెలవమని డిసైడ్ అయిన వైసీపీ నేతలు హింసాత్మక ఘటనలకు పూనుకున్నారు. కుట్ర ప్రకారమే ఎన్నికలు సజావుగా జరగకుండా చేయాలని ప్లాన్ చేశారు. గతంలో పంచాయతీ ఎన్నికల్లో దౌర్జన్యాలు చేసి వన్ సైడ్ చేసుకున్నారో అదే విధంగా జనరల్ ఎలక్షన్‌ను జరపాలని ప్లాన్ చేశారు.

దీన్ని ఆచరణలో పెట్టడానికి చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, రాజేంద్రనాథ్ రెడ్డిలాంటి అధికారులను వైసీపీ నేతలు వాడు కున్నారు. ఎన్నికల కమిషన్ దీన్ని కనిపెట్టి అధికారులను బదిలీ చేసింది.. అధికారులను బదిలీ చేయకుంటే ఎన్నికలు సజావుగా జరిగేవి కావు.

ఎన్నికలు సజావుగా జరుగుతుంటే తట్టుకోలేని వైసీపీ నేతలు ఫ్రస్టేషన్‌లో దాడులకు తెగబడ్డారు. మాచర్లలో మారణాయుదాలతో విధ్వంసం సృష్టించారు.. దాన్నినివారించడానికి పోలీసులు చర్యలు తీసుకోలేదు. మారణాయుదాలతో పెరెడ్ చేసిన వీడియోలు ఉన్నా పోలీసులు పట్టించుకోలేదు. అందుకే ఎన్నికలు జరిగిన తరువాత వైసీపీ నేతలు రక్తపాతం సృష్టించారు.

తిరుపతిలో టీడీపీ నేత పులవర్తి నానిపై దాడి చేసి చంపాలని ప్రయత్నించారు. రాష్ట్రంలో జరిగిన హింసాత్మ ఘటనలపై సిట్ పూర్తిగా విచారణ చేపట్టి.. ప్రత్యక్షంగా దాడుల్లో పాల్గొన్న వారిని కఠినంగా శిక్షించాలి. దాడులు జరిగినప్పుడు రక్షించుకోవడానికి ప్రయత్నించిన వారిని కూడా ముద్దాయిలుగా చిత్రీకరించడం దారుణం.

దాడులు జరగడానికి కారకులు, ప్రేరేపిత వ్యక్తులు ఎవరో స్పష్టంగా సిట్ దర్యాప్తు చేయాలి. సిట్ అధికారుల పై అధికారులు ఇందులో ఉంటే థర్డ్ పార్టీ ఇన్వెష్టిగేషన్ తో దర్యాప్తు చేయాలి. దాడులకు ఉన్నతాధికారుల సహకారం ఉంది.. ట్రాన్ఫర్ చేసిన అధికారులు కాల్ రికార్డులను తనిఖీ చేయాలి. దాడుల కుట్రలో బాగస్వామ్యమైన అందరిని అరెస్ట్ చేయాలి. చీఫ్ సెక్రటరీ, మారిపోయిన డీజీపీ, ఇంటిలిజెన్స్ అధికారుల కాల్ డేటాను కూడా బయటకు తీసి రాజకీయ నాయకుల వ్యూహ రచన ఏంటో బయటకు తీయాలి.

కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. కేంద్ర ఏజెన్సీలతో రాష్ట్రంలో హింసాత్మక ఘటనలపై విచారించాలి. ప్రాథమిక బాధ్యులను వెంటనే కౌంటింగ్ విధుల నుండి తొలగించాలి. హింసాత్మక ఘటలను సహకరించిన అధికారులను కౌంటింగ్ కేంద్రాలకు కు దూరంగా ఉంచాలి. కౌంటింగ్ కేంద్రాలకు కేంద్రభద్రతా బలగాలతో భద్రత కల్పించాలి.

హింసాయుతం, రౌడీయిజం విలయతాండవం చేస్తుంటే పోలీసులుపట్టీ పట్టనట్లు వ్యవహరించారు. కావున కేంద్ర ఎన్నికల కమిషన్ పటిష్ట చర్యలు తీసుకోవాలి. ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేసిన వారి మీద ఎస్సీ ఎస్టీ కేసుల పెట్టాలి. పోలీసుల కష్టడిలో ఉన్న పిన్నెల్లి సోదరులు పారిపోతే చర్యలు తీసుకోలేదు? దీనికి సహకరించింది ఎవరు? దీని వెనుక ఉన్న అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి.

# ఏబీకి పోస్టింగ్‌పై మళ్లీ హైకోర్టుకు

(మొదటిపేజీ తరువాయి..)

పోస్టింగ్ ఇవ్వాలని ఆదేశించింది. అక్కడ నుంచి తీర్పు రావడానికే మూడు రోజులు పట్టడం ఇంకో వింత. ఆ కాపీని ఏపీ సీఎస్‌కు ఇచ్చారు. నిజానికయితే సీఎస్ ఆయనకు వెంటనే ఏదో ఒక పోస్టింగ్ ఇవ్వాలి. పోనీ క్యాట్ ఆర్డరును అప్పుడే హైకోర్టులో సవాల్ చేయాలి. ఈరెండూ చేయకుండా, ఫైలును సీఎం జగన్‌కు పంపించడంతోనే.. ఏబీకి రిటైరయ్యే వరకూ పోస్టింగ్ ఇవ్వరని అర్థమయిపోయింది. సీఎం వద్దకు వెళ్లిన ఆ ఫైలును పరిశీలించిన జగన్.. క్యాట్ ఆర్డరును హైకోర్టులో సవాల్ చేయాలని ఆదేశించారట. నిజానికి క్యాట్ తీర్పు కాపీలు సీఎస్‌కు అందినప్పుడు, ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఇప్పటికీ కోడ్ అమలులోనే ఉంది. అదివేరే విషయం! అప్పుడు సీఎంకు పాలనతో ఎలాంటి సంబంధం ఉండదు. సీఎస్ సొంత నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఆయన నిర్ణయం తీసుకుని, ఈసీకి తెలియచేయాల్సి ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా సీఎంకు ఫైలు ఎలా పంపారన్న చర్చ అధికారవర్గాల్లో జరుగుతోంది.

అయితే క్యాట్ తీర్పును సవాల్ చేస్తూ.. హైకోర్టుకు వెళ్లాలన్న తాజా నిర్ణయం కూడా, సీఎం జగన్ విదేశాల్లో ఉన్నప్పుడు వెలువడటమే విచిత్రం. ఒకవేళ సీఎం జగన్ రాష్ట్రంలోనే ఉన్నప్పుడు దానిపై నిర్ణయం తీసుకుని ఉంటే, అప్పుడే హైకోర్టుకు అపీలు కోసం వెళ్లాల్సి ఉంది.

అయితే ఇదంతా నిశితంగా పరిశీలిస్తే.. ఏబీ వెంకటేశ్వర రావుకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వకుండానే ఆయనను రిటైర్ చేయించాలన్న కుట్ర స్పష్టమవుతోందని ఐపిఎస్ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

ఈనెల 23న హైకోర్టులో జరిగే కేసు కూడా ఆయన రిటైరయ్యే వరకూ తేలదని, కాబట్టి ఆయన సర్వీసులోచేరకుండానే రిటైర య్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయంటున్నారు.

# బీజేపీ ఎన్నికల ప్రకటనలపై నిషేధం

◆ **ఈసీ తీరును తప్పుపట్టిన కలకత్తా హైకోర్టు**

కలకత్తా :

తృణమూల్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ బిజెపి చేస్తున్న నిరాధార ప్రకటనలపై కలకత్తా హైకోర్టు నిషేధం విధించింది. జూలై 4వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లం ఘించే ఎలాంటి ప్రకటనలను ప్రచురించకూడదని జస్టిస్ సబ్యసాచి భట్టాచార్యతో కూడిన సింగిల్ బెంచ్ ఆదేశించింది.

పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ లక్ష్యంగా మీడియాలో బిజెపి చేస్తున్న ప్రకటనల ప్రచారాన్ని అడ్డుకోవడంలో ఈసీ విఫల మైందని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తృణమూల్‌పై బిజెపి చేసిన నిరాధార ప్రకటనలు భారతదేశ పౌరుల స్వేచ్ఛా, ఎన్నికల ప్రక్రియను, హక్కును ఉల్లంఘించేవిగా ఉన్నాయని పిటిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

దీనిపై సోమవారం కలకత్తా న్యాయస్థానం స్పందిస్తూ బిజెపి ప్రకటనలు మోడల్ కోడ్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు రెండింటినీ ఉల్లంఘించాయని తెలిపింది. పిటిషనర్ లేవనెత్తిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడంలో భారత ఎన్నికల సంఘం ఘోరంగా విఫలమైంది అని






న్యాయస్థానం ఈసీని తప్పుబట్టింది.

ఎన్నికల తర్వాత అందిన ఫిర్యాదులను ఈసీఐ నేటివరకు పరిష్కరించకపోవడంపై కోర్టు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. ఎన్నికల ప్రక్రియ చాలా దశలు ఇప్పటికే ముగిశాయని, అయినా ఇంతవరకు ఫిర్యాదులను పరిష్కరించడంలో ఈసిఐ ఘోర వైఫల్యం చెందిందని కోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఇక కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వవలసి వస్తుందని హెచ్చరించింది. జూన్ 4వ తేదీలోగా ఫిర్యాదులను పరిష్కరించాలని జస్టిస్ భట్టాచార్య తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు**
**వాటిని ప్రచురించవద్దు : హైకోర్టు**

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం, ప్రింట్ మీడియా మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల సమయంలో నేరుగా లేదా పరోక్షంగా ఎవరైనా అభ్యర్థి లేదా రాజకీయ పార్టీపై నిరాధారమైన ఆరోపణలను ప్రచురించకూడదు. ఎన్నికల సంఘం జారీ చేసిన మోడల్ కోడ్‌ను ఉల్లంఘించే విధంగా వున్న ప్రకటనలు ఏ రూపంలోనూ ప్రచురించకూడదని హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

### బెంగళూరు రేవ్ పార్టీ వెనుక
# ఏపీ మంత్రి కాకాణి మాఫియా

(మొదటిపేజీ తరువాయి..)

పార్టీకి అన్ని ఏర్పాట్లు చేసింది. సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టికర్ ఉన్న కారుతో పాటు ఆయన పాస్ పోర్టు, కొకైన్ తదితర డ్రగ్స్ రేవ్ పార్టీ ప్రదేశంలో దొరికాయి. రేవ్ పార్టీ జరిగిన ఫామ్ హౌస్ యజమాని గోపాల్ రెడ్డి మన కాకాణికి అత్యంత ఆప్త మిత్రుడు.

నేరాలు చేసి ఎప్పుడు అడ్డంగా దొరికిపోయినా తాను చేయలేదని బుకాయించడం కాకాణికి మొదటి నుంచి అలవాటే. కల్తీ మద్యం పంచి ఏడుగురు అమాయకుల చావుకు కారణమైనప్పుడు కూడా కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకున్నాడు. నకిలీ పత్రాల కేసులోనూ సుప్రీం కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకున్నాడు కానీ నేరం చేశానని ఒప్పుకోలేదు. నడిరోడ్డుపై పబ్లిక్ గా మర్డర్ చేసిన హంతకుడు కూడా తానే చేశానని ఒప్పుకోడు.

కాకాణి గత చరిత్ర చూసుకుంటే అంతర్రాష్ట్ర మాఫియాతో ఆయనకు ఉన్న సంబంధాలు స్పష్టంగా కనిపిస్తాయి. 2014 ఎన్నికల సందర్భంగా కల్తీ మద్యం పంచి ఏడుగురి ప్రాణాలు బలితీసుకున్న ఘటనలో కాకాణి సహ ముద్దాయిలు బెంగళూరుకు చెందిన డ్రగ్ మాఫియా, ఎర్రచందనం మాఫియా, లిక్కర్ మాఫియాలో కీలకమైన వారు. కల్తీ మద్యం కేసులో కాకాణి స్నేహితులైన రాజేంద్ర నిర్మల్ కుమార్, ఎస్ఎన్ సంతోష్, కార్గో లోకేష్, కార్గో రమేష్ నలుగురూ బెంగళూరు వారే.

ఇంటర్నేషనల్ స్మగ్లర్ అప్పూ ఇదే కేసులో రాజమండ్రి జైలులో ఉంటూ ప్రాణాలు కోల్పోయాడు. సింగపూరులో దొంగ పాసుపోర్టుతో దొరికిపోయిన వ్యక్తి కాకాణికి నకిలీ డాక్యుమెంట్ల కేసులో సహ నిందితుడు. అత్యంత నటోరియస్ మాఫియాతో కాకాణి గోవర్ధన్ రెడ్డికి చాలా సన్నిహిత సంబంధాలున్నాయి

ఇప్పుడు మళ్లీ కొకైన్ తదితర డ్రగ్స్ తో పాటు కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టికర్ ఉన్న కారు, ఆయన పాస్ పోర్టుతో డ్రగ్ మాఫియా దొరికిపోయింది. కర్ణాటకలో 224 మంది, ఆంధ్రాలో 175 మంది, తెలంగాణలో 119 మంది కలిపి 518 మంది ఎమ్మెల్యేలున్నారు. వారిలో ఒక్కొక్కరికి మూడు, నాలుగు ఎమ్మెల్యే స్టికర్స్ ఉంటాయి.

మూడు రాష్ట్రాల్లోని ఏ ఒక్క ఎమ్మెల్యే కారు రేవ్ పార్టీలో దొరకలేదు. ఏ ఎమ్మెల్యే స్టికర్ చిక్కలేదు. ఒక్క కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టికర్ తో ఉన్న కారు మాత్రమే దొరికింది. కాకాణి చెప్పినట్టు అది డూప్లికేట్ అయితే దానికి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టికర్ మాత్రమే దొరికిందా? కాకాణి పాస్ పోర్టు అక్కడ ఎందుకుంది?

నకిలీ పత్రాల తయారీలో కాకాణిని మించిన డాన్ లేరు. కల్తీ మద్యం రాకెట్ లోనూ కాకాణే కింగ్. ప్రతి కేసులో కాకాణి జైలుకు పోకుండా తప్పించుకున్నాడు అంతే. మిగిలిన వారంతా జైలు ఊచలు లెక్కపెట్టారు. కల్తీ మద్యం తయారీ, ఎర్ర చందనం స్మగ్లింగ్, డ్రగ్ మాఫియా, నకిలీ పత్రాలు సృష్టించడం, విదేశీ బ్యాంకుల స్టేట్మెంట్ల తయారీ, నకిలీ పాసుపోర్టులు, వీసాలు, ఇమ్మిగ్రేషన్ స్టాంపుల తయారీ, విదేశాల్లో ఆస్తుల పేరిట పత్రాల సృష్టీకరణ వంటి నేరాల్లో ప్రమేయమున్న అంతర్రాష్ట్ర ముఠా ఇది. ఇది ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పాండిచేరి, గోవాకు చెందిన అంతర్రాష్ట్ర ముఠా.

కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దీనిని అంతర్రాష్ట్ర సమస్యగా పరిగణించి మాఫియా నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. కాకాణి గోవర్ధన్ రెడ్డి గొప్పలు చెప్పాలంటే ఇలాంటి ప్రెస్ మీట్లు చాలవు. ఒక పుస్తకం రాసేంత చరిత్ర ఆయనది. ఒక ప్రజాపోరాటంపైకి ఉసి గొల్పేందుకు 100 మంది హిజ్రాలను సృష్టించిన మహాను భావుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి.

సర్వేపల్లి నియోజకవర్గం నుంచి అనుమతి లేకుండానే వైట్ క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేసిన ఇంటర్నేషనల్ డాన్ కాకాణి. కాకాణి ఆగడాలు ఒక్క నియోజకవర్గానికి, ఒక్క జిల్లాకు, ఒక్క రాష్ట్రానికి పరిమితం కాలేదు. ఇది కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన తీవ్రమైన సమస్య.

జూన్ 4న గ్యాంగ్ లీడర్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సీటు నుంచి దిగిపోతున్నాడు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారం చేపట్టబోతోంది. ప్రస్తుత కర్ణాటక ప్రభుత్వం, ఏపీలో రాబోతున్న టీడీపీ కూటమి ప్రభుత్వం, కేంద్రంలో రాబోతున్న ఎన్డీఏ ప్రభుత్వం...సంఘ విద్రోహ శక్తులుగా మారిన ఈ అంతర్రాష్ట్ర గ్యాంగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుకుంటున్నాను.

కాకాణి గోవర్ధన్ రెడ్డి నడిపిన ల్యాండ్ మాఫియా, మైనింగ్ మాఫియా, లిక్కర్ మాఫియా, ఫేక్ డాక్యుమెంట్స్ మాఫియా ఇప్పుడు డ్రగ్ మాఫియాకు సంబంధించిన ప్రతి ఆధారాన్ని నేను ప్రభుత్వాలకు సమర్పించబోతున్నాను.

# హేమ రేవ్ పార్టీలోనే ఉంది

(మొదటిపేజీ తరువాయి..)

పార్టీలోనే ఉందని బెంగళూరు పోలీసు కమిషనర్ దయానంద్ వెల్లడించారు. దానితో హేమ ఆడినవన్నీ అబద్ధాలేనని తేలిపోయింది.

రేవ్ పార్టీలో హేమ ఉన్నారంటూ వచ్చిన వార్తలను ఆమె తొలుత ఖండించారు.“నేనుఎక్కడికీ పోలేదు. నా ఫాంహౌస్‌లోనే ఉండి ఎంజాయ్ చేస్తున్నా. నాపై అనవరంగా దుష్ప్రచారం చేస్తున్నారు” అని అమాయకంగా వీడియో విడుదల చేసింది. దానిని చూసిన వారంతా నిజమేనని భావించారు. కాగా హేమ విడుదల చేసిన వీడియో ఎక్కడిదో విచారిస్తున్నామని కమిషనర్ వెల్లడించారు.

కాగా ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలిలోని రాడిసన్ హెూటల్‌లో జరిగిన రేవ్ పార్టీలో డ్రగ్స్ దొరకడంతోపాటు, అందులో పలువురు సినీ నటీనటులు దొరికిన విషయం తెలిసిందే. దాని లింకులు చివరకు గోవాలో దోరకడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పెద్ద హెూటళ్లు, ఫాంహౌస్ యజమానులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. దానితో హైదరాబాద్‌లో రేవ్‌పార్టీ సాధ్యం కాదని తెలుసుకున్న నిర్వహకులు, మకాంను బెంగళూరుకు మార్చినట్లు కనిపిస్తోంది.

ఇప్పుడు హేమ పట్టుబడిన రేవ్ పార్టీ గురించి, సమీపంలోని ప్రజలే పోలీసులకు ఫిర్యాదు చేశారట. డీజే సౌండ్లు విపరీతంగా పెంచడంతో, అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చిన నేపథ్యంలోనే బెంగళూరు పోలీసులు ఫాంహౌస్‌పై దాడి చేశారు.

ఇదిలాఉండగా బెంగళూరులో రేవ్‌పార్టీని వాసు 50 లక్షల రూపాయ ఖర్చుతో నిర్వహించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 45 గ్రాముల ఎండీఎంఏ మాత్రలు, కొకైన్, 18 లగ్జరీ కార్లు స్వాధీనం చేసుకున్నారు. దాడి సమయంలో చాలామంది మత్తుపదార్థాలను మరుగుదొడ్లలో కూడా పడేశారు. రేవ్ పార్టీలో పాల్గొన్న వారికి రక్తపరీక్షలు నిర్వహించడంతో, ఎవరెవరు మత్తుపదార్థాలు తీసుకున్నారో త్వరలోనే వెల్లడికానుంది.

# పారిశ్రామిక అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడాలి

(మొదటిపేజీ తరువాయి..)

సంబంధించి రాష్ట్రంలోని పవర్ లూమ్, హ్యాండ్ లూమ్ కార్మికులకు ఉపయోగపడేలా కొత్త పాలసీని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి కొత్తగా ఆరు పాలసీలను రూపొందించనున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీ, ఎక్స్ పోర్ట్ పాలసీ, న్యూ లైఫ్ సైన్సెస్ పాలసీ, రివైజ్డ్ ఈవీ పాలసీ, మెడికల్ టూరిజం పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలను రూపొందిస్తు మన్నామని సీఎంకు వివరించారు.

ఎన్నికల కోడ్ ముగిసేలోగా పారిశ్రామిక పాలసీలను పూర్తిస్థాయిలో రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రపంచ దేశాల్లో ది బెస్ట్ పాలసీలను అధ్యయనం చేయాలని సూచించారు.







**దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్బంగా సోమాజిగూడలో**
**రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,**
**తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, హనుమంతరావు, షబ్బీర్ అలీ, ఇతర కాంగ్రెస్ నాయకులు**

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
3
డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 22, మే 2024

### మూడు రోజుల్లోనే వరి ధాన్యం నగదు

# రైతుల ఖాతాల్లో జమ

- ప్రతిపక్షాలకు రుచించక రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు
- ప్రజా అవసరాలను తీర్చడంలో రాజీవ్ గాంధీ చూపిన మార్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తుంది
- గత ప్రభుత్వంతో పోలిస్తే యాసంగిలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం, కొనుగోలు కేంద్రాల సంఖ్య, ధాన్యం సేకరణ, నగదు జమ చేసే అన్ని విషయాల్లోనూ ముందంజలో ఉన్నాం
- 500 బోనస్ సన్న ధాన్యంతో మొదలుపెట్టాం
- మొలకెత్తిన ధాన్యం సైతం కొనుగోలు చేస్తాం
- వరి వేస్తే ఉరే అని నాటి సీఎం కేసీఆర్ అన్నాడు

హైదరాబాద్:
వరి ధాన్యం కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. ఈ అంశం ప్రతిపక్షాలకు రుచించడం లేదు రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టేందుకు రాజకీయాలను వాడొద్దని ప్రతిపక్షాలకు డిప్యూటీ సీఎం హితవు పలికారు.

రాష్ట్రంలో అసలు ధాన్యమే కొనుగోలు చేయడం లేదు, కళ్ళల్లో ధాన్యం తడిసి ముద్దౌతుందని బీఆర్ఎస్, బిజెపి నేతలు పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారు అని అన్నారు. బీ ఆర్ఎస్ నేతలు గాలి మాటలు మాట్లాడడం సరైనది కాదు, అత ఏడాది ఇదే సమయంలో నేను పాదయాత్ర చేస్తుండగా రోడ్ల వెంట ధాన్యం కుప్పలుగా పోసి రైతులు ఇబ్బంది పడేవారు, గత ప్రభుత్వం తడిసిన, మొలకెత్తిన ధాన్యం కొనుగోలు చేయలేదు ఈ విషయాన్ని వేలాది మంది రైతులు నా పాదయాత్ర సమయంలో గోడు వెళ్లబోసుకున్నారు అని వివరించారు.

మొలకెత్తిన ధాన్యం సైతం మద్దతు ధరకే తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు ఇది ప్రజల ప్రభుత్వం ప్రజలకు ఇబ్బంది రాకుండా చూసుకునే బాధ్యత తమదే అన్నారు. ఇక ధాన్యానికి భువనస్ విషయానికి వస్తే సన్నాలకు 500 రూపాయల బోనస్ తో ఈ ప్రక్రియను మొదలు పెట్టామని చెప్పారు. నాటి సీఎం కేసీఆర్ వరి వేస్తే ఊరే అని ప్రకటించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.



భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడేలా ప్రయత్నం చేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దుష్టశక్తు ల చేతిలో బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ దేశంలో టెక్నాలజీ కమ్యూనికేషన్ రంగాన్ని ముందు చూపుతో ప్రధానిగా రాజీవ్ గాంధీ ఆచరణలో పెట్టారని, యువతను రాజకీయాల్లో పెద్ద ఎత్తున ప్రోత్సహించారని గుర్తు చేశారు.

ప్రస్తుతం ఏ ప్రాంతంలో ఏ పంటలు పండుతున్నాయి ఎంత ధాన్యం కొనుగోలు చేశాం ఇలాంటి సమాచారం క్షణాల్లో తెలుసుకుంటున్నాం దీనికి కారణం రాజీవ్ గాంధీ చూపిన మార్గము.. ప్రజా అవసరాలను తీర్చడంలో రాజీవ్ గాంధీ మార్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు.

# బొత్స రాజీనామా?

- మీదంతా విధ్వంస ధోరణి
- మా రాజకీయభవిష్యత్తు కూడా ప్రశ్నార్థకం
- ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం జరిగింది
- సహచరులతో మీ ప్రవర్తనతో భయపడ్డా
- అందుకే మనం ఓడిపోతున్నాం
- లేఖలో విరుచుకుపడ్డ బొత్స
- ఓటమి ముందే గ్రహించారా?
- సోషల్‌మీడియాలో రాజీనామా లేఖ వైరల్
- ఉత్తిదేనంటున్న బొత్స అనుచరులు





విజయవాడ:
వైఎస్ జగన్ మంత్రివర్గంలో సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ తన పార్టీకి రాజీనామా చేశారా? ఫలితాలు ఇంకా వెలువడకముందే ఆయన రాజీనామాకు కారణం ఏమిటి? అంటే సత్తిబాబు వైసీపీ ఓటమిని ముందే పసిగట్టారా?.. ఇవీ ఇప్పుడు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్. దానికి తగినట్లుగానే, ఆయన సంతకంతో వెలువడిన రాజీనామా లేఖ కూడా సోషల్‌మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

సోషల్‌మీడియా వార్తలలో ఏది నిజమో, ఏది అబద్ధమో బాధితులు నోరు విప్పేదాకా నమ్మలేని రోజులివి. విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ వైసీపీకి రాజీనామా చేశారట. ఆ మేరకు ఆయన సంతకంతో వెలువడిన లేఖ ఒకటి, సోషల్‌మీడియాలో చర్చనీయాంశంగా మారింది. జూన్ 9న జగన్ సీఎంగా విశాఖలో ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని, స్వయంగా బొత్స వారం రోజుల క్రితమే సగర్వంగా ప్రకటించారు.

అలాంటి బొత్స హటాత్తుగా పార్టీకి ఎందుకు రాజీనామా చేశారో అర్ధంకాక వైసీపీ వర్గాలు ఆందోళన చెందాయి. జగన్ పక్షాన విపక్షాలపై ఎదురుదాడి చేయడంలో.. ముందువరసలో ఉండే సత్తిబాబు, ఉన్నట్టుండి పార్టీకి రాజీనామా ఎందుకు చేశారో పార్టీ వర్గాలకు అర్ధం కాలేదు. జిల్లాలో ఆయన బంధువులందరికీ సీట్లు కూడా ఇప్పించుకున్న తర్వాత కూడా ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందన్న చర్చ అటు విజయనగరం జిల్లాలోనూ మొదలయిందట.

ఇంతకూ బొత్స రాజీనామ లేఖలో ఏముందటే.. "దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిగారి వారసుడిగా ఆయన బాటలో నడుస్తూ, రాష్ట్రాభివృద్ధి చేస్తారని ఆశించాం. కానీ మా అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా మీ అనాలోచిత నిర్ణయాలు, కక్షపూరిత ధోరణి వల్ల రాష్ట్రానికి తీరని నష్టం జరిగింది. మా ఉత్తరాంధ్రకు తీవ్ర నష్టం జరిగింది. మీరు తీసుకుంటున్న నిర్ణయాలు తప్పని చెబుతున్న మన సహచర ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలతో మీరు ప్రవర్తించిన తీరు నన్ను భయభ్రాంతులకు గురిచేశాయి. మీ ఐదేళ్ల విధ్వంస పాలన వల్ల ప్రజలు మన పార్టీకి దూరం జరిగారు. అందువల్లే ఘోర ఓటమి చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మీవల్ల రాష్ట్ర భవిష్యత్తు మాత్రమే కాకుండా, మా రాజకీయ భవిష్యత్తు కూడా ప్రశ్నా ర్థకంగా మారింది. అందుకే నేను పార్టీకి రాజీనామా చేస్తున్నా. ఈ సందర్భంగా నాకు మీరు పార్టీలో అందచేసిన సహకారానికి నా ధన్యావాదాలు తెలియచేస్తున్నా."


దీనిపై సోషల్‌మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బహుశా వైసీపీ ఓడిపోతుందని ముందే పసిగట్టిన బొత్స, పార్టీకి రాజీనామా చేసి ఉంటారని కొందరు.. టీడీపీ అధికారం లోకి వస్తే లేనిపోని ఇబ్బందులు ఎందుకన్న ముందుచూపుతోనే రాజీనామా చేసి ఉంటారని ఇంకొందరు, సోషల్‌మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. అయితే ఇదంతా ప్రత్యర్ధుల ఫేక్ ప్రచారమేనని, మళ్లీ అధికారంలోకి రాబోతున్న జగన్ ప్రభుత్వంలో నెంబర్‌టూగా ఉండబోతున్న బొత్స, ఎందుకు రాజీనామా చేస్తారని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఏదేమైనా బొత్స రాజీనామా వార్త, వైసీపీ వర్గాలను కలవర పరిచింది.

### పది వర్శిటీలకు ఇన్‌ఛార్జ్ వీసీలుగా

# ఐఏఎస్ అధికారులు

హైదరాబాద్, మహానాడు
పది యూనివర్సిటీలకు ఇన్‌ఛార్జ్ వీసీలను ప్రభుత్వం నియమించింది. ఇన్‌ఛార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్ అధి కారులను నియమించింది. ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా దానకిషోర్, జేఎన్‌టీయూ వీసీగా బి.వెంకటేశం, కాకతీయ యూనివర్సిటీ వీసీగా వాకాటి కరుణ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీగా రిజ్వి, తెలంగాణ యూనివర్సిటీ వీసీగా సందీప్ సుల్తానియా, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ వీసీగా శైలజా రామయ్యర్, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీగా నవీన్ మిట్టల్, శాతవాహన యూనివర్సిటీ వీసీగా సురేంద్రమోహన్, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీ వీసీగా జయేష్ రంజన్, పాలమూరు యూనివర్సిటీ వీసీగా నదీం అహ్మద్ నియమితులయ్యారు.



## దంపతులపై పడిన చెట్టు

### - భర్త మృతి

హైదరాబాద్, మహానాడు: సికింద్రాబాద్‌లో విషాద కరమైన సంఘటన చోటుచేసుకుంది. శామీర్‌పేట్ తూముకుంటలో రవీందర్, సరళ దంపతులు నివాసం ఉంటున్నారు. బొల్లారంలోని కంటోన్మెంట్ ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన భార్యాభర్తలు ఆస్పత్రికి వస్తున్న క్రమంలో ద్వారం వద్ద ఉన్న ఓ చెట్టు కూలి ఇరువురిపై పడింది.

ఈ ప్రమాదంలో రవీందర్ అక్కడికక్కడే మృతి చెందగా, భార్య సరళాదేవికి తీవ్ర గాయాల య్యాయి. ఆమెను ఆస్పత్రికి తరలించగా, మృత దేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

## వంద రోజులలో తెలంగాణలో అద్భుతమైన పాలన

### నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్, మహానాడు:
బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం. నిరాధార, అసత్య ఆరోపణలు చేస్తూ మహేశ్వర్ రెడ్డి నిత్యం వార్తల్లో ఉండాలని చూస్తున్నారు. కనీస అవగాహన లేకుండా మహేశ్వర్ రెడ్డి, బీజేపీ నాయకులు మాట్లాడు తున్నారు. వంద రోజుల పాలనలో తెలంగాణ లో అద్భుతమైన పాలన అందించాం. అస్తవ్యస్తంగా ఉన్న పాలన ను ఒక గాడిలో పెట్టి నడిపిస్తున్నాం. మేము వంద రోజుల పాలనలో అవినీతికి పాల్పడి యూ టాక్స్ వసూలు చేశామని అనడం పచ్చి అబద్ధం, దుర్మార్గం. నేను ప్రస్తుతం కుటుంబం తో దైవదర్శనం చేసుకివడానికి వేరే రాష్ట్రానికి వచ్చాము.. రేపు సాయంత్రం హైదరాబాద్ కు వస్తాం వచ్చాక మహేశ్వర్ రెడ్డి చేసిన అన్ని రాజకీయ ఆరోపణలకు తగిన జవాబు చెప్తాను.

# సిట్ రిపోర్ట్‌ను వెంటనే డీజీపీ బయట పెట్టాలి

- జగన్ రెడ్డి కోసం చట్టాన్ని అతిక్రమిస్తే జైలు పాలయ్యేది అధికారులే
- టీడీపీ నేతలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి
- రాష్ట్రంలో రక్తపాతం సృష్టించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పిన్నెల్లి సోదరులు, భూమన కరుణాకర్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చెవిరెడ్డి తండ్రి కొడుకులను వెంటనే అరెస్ట్ చేయాలి
- సస్పెండ్ అయిన అధికారుల కాల్ డేటాను బయటకు తీయాలి, అరాచకం సృష్టించిన నేతల కాల్ డేటాను బయటకు తీసి అరెస్ట్ చేయాలి
- అధికారుల సస్పెండ్ పై పోలీసు సంఘం నోరుమెదపాలి
- వైసీపీ నేతల ఇళ్లలో బాంబులు, వేట కొడవళ్లు దొరికినా కేసులు నమోదు చేయలేదు
- హింస సృష్టించిన వైసీపీ నేతలపై నామమాత్రపు కేసులు పెట్టడంపై విచారణ చేపట్టాలి
- మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు

మంగళగిరి,మహానాడు:
జగన్ రెడ్డిని నమ్ముకుంటే ఎవరైనా, ఎప్పుడైనా బుగ్గివ్వడమే తప్ప బాగుపడిన చరిత్ర ఎవరికీ లేదని.. అధికారుల్ని వాడు కోవడం, వారి జీవితాలు నాశనమైపోయిన తరుణంలో వదిలి పారిపోవం జగన్ కు అలవాటేనని మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. జగన్ రెడ్డి కోసం చట్టాన్ని అతిక్రమిస్తే అధికారులు జైలుపాలు కావడం ఖాయమన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడారు.
మాజీ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ..

తండ్రి అధికారంలో ఉన్నపుడు తన అవినీతి కోసం అధికారులతో ఇష్టానుసారంగా అడ్డదారులు తొక్కించి.. వారిని జైలు పాలు చేశారు. సర్వీసు రికార్డుల్లో బ్లాక్ మార్క్ వేశారు. ఆల్ ఇండియా టాపర్‌గా నిలిచిన శ్రీలక్ష్మి చీఫ్ సెక్రటరీ కాకపోవడానికి జగన్ రెడ్డి కేసులే కారణం. జగన్ రెడ్డి సీఎం అయ్యాక మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యాన్ని ఎలా అవమానించారో చూశాం. డీజీపీగా జగన్ రెడ్డి అడుగులకు



మడుగులొత్తిన గౌతం సవాంగ్ పరిస్థితి ఏంటో అంతా చూశారు. అయినా.. కొంతమంది ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు జగన్ రెడ్డి చెప్పినట్లు ఆడి, రూల్ ఆఫ్ లాని తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు.

కొంతమంది తాత్కాలిక లబ్ది కోసం జగన్ రెడ్డి లాంటి ప్రజాస్వామ్య ఘాతకుడికి అండగా నిలిచారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించేలా చేసిన జగన్ రెడ్డి లండన్ పారి పోయాడు. సజ్జల ఎక్కడున్నాడో తెలియదు. పి.ఎస్.ఆర్. ఆంజ నేయులు, రాజేంద్రనాథ్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి పరారైపో యారు. కానీ, ఇక్కడే ఉండి సర్వీసు కొనసాగిస్తున్న అధికారులు అనవసరంగా వారి పరువు పోగొట్టుకున్నారు.
చిత్తూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతిలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అనంతపురంలో కేతిరెడ్డి పెద్దా రెడ్డి, మాచర్లలో పిన్నెల్లి సోదరులు, గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దాడుల్ని ప్రోత్సహించారు. డీఎస్పీ చైతన్య, ఎస్పీ రిషాంత్ రెడ్డి లాంటి అధికారులు వైసీపీ నేతల మాటలు విని ప్రజల్ని హింసిం చారు. పల్నాడు కలెక్టర్ శివశంకర్, పల్నాడు ఎస్పీ బింధుమాదవ్, అనంతపురం ఎస్పీ అమిత్ బర్దర్, తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, తిరుపతి జిల్లా డీఎస్పీ సురేందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ కె. రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ భాస్కర్ రెడ్డి, అలిపిరి ఇన్ స్పెక్టర్ రామచంద్రారెడ్డి సస్పెండ్ అయ్యారు. పల్నాడు జిల్లాలో గురజాల డీఎస్పీ పల్లపురాజు, నరసరావుపేట డీఎస్పీ వి.ఎస్.ఎన్.వర్మ, డీఎస్బీ ఇన్ స్పెక్టర్లు ప్రభాకర్ రావు, బాలనాగిరెడ్డి, కారంపూడి ఎస్సై రామాంజనేయులు, నాగార్జున సాగర్ ఎస్సై డి.వి.కొండారెడ్డిని ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసింది. అనంతపురంలో తాడిపత్రి డీఎస్పీ గంగయ్య, తాడిపత్రి ఇన్ స్పెక్టర్ మురళీ కృష్ణ సస్పెండ్ అయ్యారు. వైసీపీ నేతలు ఆడుతున్న కుట్రల రాజకీయంలో అధికారులు, పోలీసు సిబ్బంది బలైపోవడం బాధాకరం.

పోలీసులు, ఇతర ఉన్నతాధికారుల సర్వీసును కొంత మంది రాజకీయ కీచకులు నాశనం చేస్తుంటే పోలీసు అధి కారుల సంఘం, ఇతర ఉద్యమ సంఘాలు ఏమైపోయాయి? ఈ అరాచకాలకు జగన్ రెడ్డి, సజ్జల రామకృష్ణా రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధనుంజయ్ రెడ్డి, మాజీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి, కొల్లి రఘురామిరెడ్డి, సీతా రామాంజనేయులే కారణం.

ఎన్నికలకు ముందు వీరంతా రాష్ట్రంలోని పోలీసు ఉన్నతాధికారులతో కాన్ఫరెన్స్ కాల్ తీసుకుని వైసీపీకి సహకరించాలంటూ సూచించారు. తక్షణమే సిట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వీరి కాల్ డేటా బయట పెట్టాలి. అల్లర్లు సృష్టించి దొడ్డిదారిన గెలిచేందుకు ప్లాన్ చేసి వారి అరాచక రాజకీయ క్రీడలో పోలీసు అధికారుల్ని, వారి జీవితాలను బలిచ్చారు.

వందలాది పెట్రోల్ బాంబులు, వేట కొడవళ్లు, ఇతర మారణాయుధాలు వైసీపీ నేతల ఇళ్లల్లో దొరికినా గానీ ఎందుకు అంత తీవ్రమైన కేసులు పెట్టలేదు? కేసుల్ని నీరుగార్చే కుట్రలో కూడా వైసీపీ నాయకులు అధికారుల్ని ప్రభావితం చేశారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న ఘటనలన్నీ వైసీపీ నేతల ప్రోత్సాహంతో, వైసీపీ నేతలు వెనకుండి నడిపించినవే.

దీనికి అధికారులు, పోలీసులు సహకరించి వారి సర్వీసుని నాశనం చేసుకున్నారు. తక్షణమే ఎన్నికల అనంతర హింసకు సంబంధించిన ఘటనల్లో పాత్రదారులతో పాటు సూత్రధారుల పాత్రపైనా విచారణ జరిపించాలి. రాష్ట్ర పోలీసు అధికారులతో కాకుండా కేంద్ర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు జరిపించాలి.

వైసీపీకి అధికారం శాశ్వతం అన్నట్లు అధికారులు పనులు చేశారు. మా హెచ్చరికలను పట్టించుకోలేదు. నేడు మూల్యం చెల్లించుకుంటున్నారు. సిట్ నివేదను బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి డీజీపీ చెప్పాలి. గొడవకు కారకులైన పిన్నెల్లి సోదరులను ఎందుకు అరెస్ట్ చేయడంలేదో డీజీపీ చెప్పాలి. ఆనాడు స్థానిక సంస్థల్లో మా అభ్యర్థులు నామినేషన్ వేయకుండా అడ్డుకుంటు న్నారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేయడానికి వెళితే నా మీద హత్యాయత్నం చేశారు.

నామీదే కేసు పెట్టారు. పిన్నెల్లి అధికార దుర్వినియోగం ఏవిధంగా జరిగిందో నా కేసే ఉదాహరణ. కేసుకోసం కోర్టుకు వస్తే ఈసారైన చంపాలని పిన్నెల్లి దొంగల ముటా ప్రయత్నం చేశారు. పల్నాడులో సస్పెండ్ అయిన ఎస్పీ పట్టుకున్న బాంబులు, కొడవళ్లు, డీజీపీకి కనిపించడంలేదా? పల్నాడులో జరిగిన దౌర్జన్యాలు మీడియా చూపించినా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు. వైసీపీ నేతల కనుసన్నల్లో ఇంత అరాచకం జరుగుతుంటే.. ఎలక్షన్ కమిషన్ చర్యలుతీసుకోమనే వరకు చర్యలు తీసుకోక పోవడం దారుణం. టీడీపీ నేతల ఇళ్లు, కార్యాలయాలపై దాడులు చేసినా.. టీడీపీ నేతలను వెంటబడి కొట్టినా పట్టించు కోకపోవడం సిగ్గుచేటు. పోలీసు వ్యవస్థను జగన్ రెడ్డి నాశనం చేశాడు. రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నారు. అరాచకం సృష్టిం చిన నేతలను, సహకరించిన అధికారులను వెంటనే అరెస్ట్ చేయాలి. ఉక్కు పాదం మోపి కటకటాల్లోకి పంపాలి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, మే 2024



పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత, సుప్రసిద్ధ సినీ హీరో మెగాస్టార్ శ్రీ చిరంజీవిని మాజీ ఉపసభాపతి శ్రీమండలి బుద్ద ప్రసాద్ ఈరోజు హైదరాబాదులో మర్యద పూర్వకంగా కలసి ఆశీస్సులు తీసుకున్నారు. చిరంజీవిని బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు.
సినీ హీరో శ్రీకాంత్, మండలి వెంకట్రామ్, శీలం అశ్విన్ కుమార్ పాల్గొన్నారు.

# ఇది తెలంగాణ దశాబ్ది!

**- ట్విట్టర్(ఎక్స్)లో కేటీఆర్**



ఆరున్నర దశాబ్దాల పోరాటం..
మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలు..
వేల బలిదానాలు, త్యాగాలు..
బిగిసిన సబ్బండ వర్గాల పిడికిళ్లు..
ఉద్యమ సేనాని అకుంఠిత, ఆమరణ దీక్ష..
ఉద్యమం విజయతీరాలకు చేరి స్వరాష్ట్రం సాక్షాత్కారం అయ్యింది!

ఉద్యమ నాయకుడే ప్రజాపాలకుడిగా
స్వతంత్ర భారతదేశం ముందెన్నడూ చూడని
సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్య అభివృద్ధి
నమూనా ఆవిష్కారం అయ్యింది!

పల్లె, పట్నం తేడా లేకుండా
ప్రగతి రథం పరుగులు తీసింది.
ఆహార ధాన్యాల ఉత్పత్తి నుండి
ఐటి ఎగుమతుల దాకా
రికార్డులు బద్దలయ్యినయి.

మీ అందరి మద్దతుతో
నీళ్ళిచ్చి కన్నీళ్లు తుడిచినం.
నిరంతర కరెంటిచ్చి వెలుగులు నింపినం.
రైతన్నల, నేతన్నల, కష్టజీవుల
కలత తీర్చినం.. కడుపు నింపినం.

వృద్ధులకు ఆసరా అయినం..
ఆడబిడ్డలకు అండగా నిలిచినం.
సకల జనుల సంక్షేమానికి తెలంగాణను చిరునామా చేసినం.

గుండెల నిండా జై తెలంగాణ
నినాదం నింపుకున్నం.
మన భాషకు పట్టం గట్టినం.
మన బతుకమ్మ, మన బోనం
సగర్వంగా తలకెత్తుకున్నం.
గంగా జమునా తెహజీబ్ కు
సాక్షీభూతంగా నిలిచినం.

అవమానాలు
అవహేళనలు
ఎదుర్కొన్న గడ్డ మీదనే
తెలంగాణ ఆత్మగౌరవ పతాకాన్ని
అంబరమంత ఎత్తున ఎగరేసినం.

కేసీఆర్ పాలన సాక్షిగా
ఇది తెలంగాణ దశాబ్ది!
వెయ్యేళ్ళయినా చెక్కుచెదరని పునాది!

జై తెలంగాణ

**(జూన్ 2, 2024 నాటికి తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తి అవుతుంది)**

# పోలీసుస్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ హర్షవర్ధన్

**తిరుపతి, మహానాడు:** జిల్లా నూతన ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు బాధ్యతలు చేపట్టిన రోజు నుండి జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగా మంగళవారం తిరుపతి నగరంలోని ఎస్వీయూ క్యాంపస్, వెస్ట్, అలిపిరి పోలీస్ స్టేషన్లు, శాంతి భద్రతల అదనపు ఎస్పీ కార్యాలయము, ఈస్ట్ పోలీస్ స్టేషన్, తిరుపతి డిఎస్పి కార్యాలయము, జిల్లా సాయుధ దళ ప్రధాన కార్యాలయాలను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీలు చేశారు.

పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్ కౌంటర్, సెక్షన్ ఇన్చార్జ్ కౌంటర్, కంప్యూటర్ రూమ్, ఎన్‌హెచ్‌ఓ రూమ్, ఇతర గదులను మరియు చుట్టూ పరిసరాలను పరిశీలించి ఎన్‌హెచ్‌ఓలకు తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ల యొక్క క్రైమ్ చార్ట్ లను పరిశీలించి, శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు ప్రస్తుతం అవలంబిస్తున్న ప్రణాళికను ఎన్‌హెచ్‌ఓల ద్వారా తెలుసుకొని, లోటుపాట్లను సరి చేస్తూ భవిష్యత్ కార్యాచరణను జిల్లా ఎస్పీ వివరించారు.

అనంతరం పోలీస్ స్టేషన్ల యందు పనిచేస్తున్న పోలీస్ సిబ్బందితో ముచ్చటిస్తూ.. సిబ్బంది యొక్క పనితీరును సమీక్షించి, విధి నిర్వహణలో వారు ఎదుర్కొంటున్న సాధక బాధలను అడిగి తెలుసుకుని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

అలాగే విధినిర్వహణలో ఎన్ని ఒత్తిడిలు ఎదురైనా పోలీస్ స్టేషన్‌లోని పోలీసులు తమ యొక్క విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని, ప్రజలకు నిత్యం పోలీస్ స్టేషన్ అండగా







ఉండాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశించారు.

# నాలుగో సింహం నిద్రపోతోందా?

- మాచర్లలో ఎమ్మెల్యే పిన్నెల్లి దౌర్జన్యకాండ
- ఈవీఎం పగులకొట్టిన తెగింపు
- ఖాకీలు కళ్లుమూసుకున్నారా?
- అక్కడ ఉన్న ఐజీలు ఏం చేస్తున్నట్లు?
- వారిపై కొరడా ఝుళిపించరా?
- పిన్నెల్లిపై అనర్హత వేటు వేయరా?
- ఈసీ ఇంకా కళ్లు తెరవదా?
- డీజీపీ చర్యలు తీసుకోరా?



**(మార్తి సుబ్రహ్మణ్యం)**

“పోలీసులు కనిపించని నాలుగో సింహం” అని అదేదో సినిమాలో హీరో సాయికుమార్ డైలాగు చెబుతాడు. కానీ నిజంగానే మాచర్లలో నాలుగో సింహం పోలింగ్ బూత్‌ల దగ్గర కనిపించలేదు. నాలుకో సింహం మండుటెండలకు తాళలేక చెట్టుకింద తొంగుంది. డజను బటర్‌మిల్కు ప్యాకెట్లు, అరడజను కిన్లే వాటర్‌బాటిళ్లూ తాగి సుఖనిద్ర పోయింది. లేకపోతే ఈ సిగ్గుమాలిన తెగింపు కనిపించేది కాదు.



ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ.. ఎన్నికల వ్యవస్థను వెక్కిరిస్తూ.. వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రూపంలో పోలింగ్ బూత్‌లో వికటాట్టహాసం చేయదు. మరిప్పుడు పోలీసు బాసు ఎవరిపై చర్య తీసుకుంటారు? ఎన్నికల సంఘం ఏం చర్యలు తీసుకుంటుంది? డీజీపీ–సీఎస్‌ను సస్పెండ్ చేస్తుందా? ఈవీఎంలను నేలకేసి కొట్టిన ఎమ్మెల్యే అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటిస్తుందా? పోలీసులు తమ వైఫల్యానికి సిగ్గుపడుతూ, తలలు కిందకు వంచుతారా? ఇన్ని అరాచకాలు జరుగు తుంటే అక్కడ పర్యవేక్షకులుగా ఉన్న ఐజీలు, ఇంకా పేరు గొప్ప పోలీసాఫీర్లపై వేటు వేయరా? ఇవీ.. ఏపీ పోలీసులు–ఈసీని పౌరసమాజం జమిలిగా సంధిస్తున్న ప్రశ్నాస్త్రాలు!

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గమంటేనే మొదటి నుంచి హింసకు కేంద్రం. ఇక ఎన్నికల హింస దానికి అదనం. ఆ విషయం పేరు గొప్ప పోలీసులకూ తెలుసు. అందు వల్ల ఎక్కడెక్కడ అరాచకం జరుగుతుందో ముందే కనిపెట్టి, అక్కడ భద్రత పెంచాల్సిన పోలీసులు.. పోలీసులు ఇచ్చే నివేదిక ప్రకారం భద్రత పెంచమని ఆదేశించాల్సిన ఈసీ కలసి కళ్లు మూసుకున్నారా? మాచర్ల నియోజక వర్గంలోని ఓ పోలింగ్ బూత్‌లో ఆలస్యంగా బయటపడ్డ.. అధికార పార్టీ ఎమ్మెల్యే అరాచక దృశ్యాల దర్శనం తర్వాత మెడపై తల ఉన్న ఎవరికైనా వచ్చే సందేహమే.

మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే, ‘పల్నాడు శాంతికపోతం’, ‘పోలీసులను గౌరవించే’ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఒక పోలింగ్ బూత్‌లోకి అనుచరులతో వెళ్లారు. ఉత్తిగా వెళితే బాగానే ఉండేది. కానీ ఆ బూత్‌లో తన ప్రత్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డికి ఎక్కువ ఓట్లు వచ్చాయని తెలుకుని, అక్కడి ఈవీఎంను నేలపైకి విసిరికొట్టారు. అడ్డొచ్చిన టీడీపీ ఏజెంట్‌ను పక్కకు తోశారు. దీనితో అక్కడున్న సిబ్బంది కూడా నిశ్చేష్టులయి, ప్రేక్షకపాత్ర పోషించాల్సి వచ్చింది. బయట ఉన్న పోలీసులేమో, ‘సిగ్గులేనిబతుకు’ సినిమాను సెల్‌ఫోన్‌లో చూస్తున్నారు. మరి అసలే మాచర్ల. ఆపై పిన్నెల్లి కదా?! అందుకన్నమాట!!

ఈ వీడియోలు లేటయినా.. లేటె స్టుగా ఎమ్మెల్యే పిన్నెల్లి దౌర్జన్యకాండ దృశ్యాలు, సోషల్‌మీడియా ద్వారా బయట ప్రపంచం కళ్లకు కనిపించింది. ఎమ్మెల్యే పోలింగ్ బూత్‌లోకి అనుచరులతో రావడం.. వచ్చీ రాగానే ఈవీఎంను నేలకు విసిరికొట్టడం.. అక్కడి టీడీపీ ఏజెంటు అడ్డుపడటం అన్నీ 70 ఎంఎం సైజులో జనాలు దర్శించారు. సరే.. అదృష్టవశాత్తూ పోలింగ్ డేటా నాశనమవకపోవడం, మళ్లీ అధికారులు దానిని సరిచేయడంతో పోలింగ్ ఓ గంట ఆలస్యమయిందనుకోండి. అది వేరే విషయం.

అయితే ఇక్కడ జరిగిన ప్రజాస్వామ్యపాతక పరిహాస ఎపిసోడ్‌లో.. శిక్ష ఎవరికన్నది పౌరసమాజం సంధిస్తున్న ప్రశ్న. విడుదలయిన వీడియో ప్రకారమైతే, ఎమ్మెల్యే పిన్నెల్లి నూటికి రెండొందల శాతం శిక్షార్హుడు. ఆయనకొక్కడే కాదు. ఆ పోలింగ్ బూత్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసులపైనా చర్యల కొరడా ఝుళిపించాల్సిందే. అంతేనా?.. ఆ పోలీసుస్టేషన్ పరిధిలోని సీఐ, ఎస్ఐనూ సస్పెండ్ చేయాల్సిందే.

అంతటితో చేతులు దులిపేసుకుంటే సరిపోదు. అసలు పోలింగ్‌కు ముందే మాచర్లలో అడ్డావేసిన ఇద్దరు ఐజీలను కూడా.. ఈ ట్కావైఫల్యం ఖాతాలో కలపకుండా, కిందివారిపై వేటేస్తే కుదరదు. అది మరీ అన్యాయం అవుతుంది. ఇప్పటికే ఇద్దరు ఐజీలను విడిచిపెట్టి, అదనపు పోలీసుబందోబస్తు కోరిన ఎస్పీ బిందుమాధవ్‌పై వేటు వేయడం మరీ దారుణం.

అంటే ఏపీలో ధృతరాష్ట్ర పాలన నడుస్తోందన్న సంకేతాలివ్వదలిచారా? అన్నది పౌరసమాజం– మేధావులు జమిలిగా సంధిస్తున్న ప్రశ్న. మాచర్లలో విధ్వంసానికి గురైన ఆ పోలింగ్ బూత్ ఆఫీసరు, ఇప్పటిదాకా జరిగిన దారుణాన్ని పైవారికి ఫిర్యాదు చేయలేదా? ఒకవేళ చేసినా ఎమ్మెల్యేపై చర్యలు తీసుకునేందుకు భయపడ్డారా? అన్నది తేల్చాల్సిన ప్రశ్న. ‘ఆయనే ఉంటే మంగలితో పనెందుక’ని పాత సామెత చెప్పినట్లు... అసలు మొట్టమొదటే ఈసీ ధైర్యంతో నిర్ణయాలు తీసుకుని చర్యల కొరడా ఝుళిపిస్తే, ఇన్ని అరాచకాలు ఎందుకు జరుగుతాయన్నది బుద్ధిజీవుల ప్రశ్న. సీఎస్‌ను మార్చాలన్న ప్రధాన రాజకీయ పార్టీల డిమాండును బుట్ట దాఖలు చేసిన ఈసీ.. మాచర్లలో జరిగిన అరాచకకాండకు ఏం సంజాయిషీ ఇస్తుంది? ఎవరిని బాధ్యులను చేస్తుంది?

పోలింగ్‌కు కొద్దిరోజుల ముందు డీజీపీని మార్చి, ఈసీ ఏం సాధించిందన్నది.. మాచర్ల పోలింగ్‌బూత్ పోలీసుల వైఫల్యం చూస్తే, ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. సో.. ఉత్తరాది అధికారుల పర్యవేక్షణలో జరిగిన పోలింగ్‌లో.. వారి ప్రతిభ ఉత్తిదేనన్నది పౌరసమాజం ఉవాచ.

మరి తప్పెవ రిది? శిక్ష ఎవరికి? ఈవీఎంను బద్దలు కొట్టిన ఎమ్మెల్యేకు అరదండాలు వేస్తేనే, పోలీసు–ఈసీ వ్యవస్థలపై ప్రజలకు గౌరవం ఉంటుందన్నది మనం మనుషులం అన్నంత నిజం. మరి ఆయనపై చర్యలకు సిపార్సులు చేసే దమ్ముందా? ఇదీ ఇప్పుడు వారి జవాబు కోసం ఎదురు చూస్తున్న ప్రశ్న!

# మా అరుణాచల యాత్ర



అరుణాచలేశ్వర స్వామి వారి దైవ సన్నిధి తమిళనాడు రాష్ట్రంలోని తిరువన్నామలై జిల్లాలో అరుణాచల హిల్స్ దగ్గర ఉన్న శివాలయం. ఈ ఆలయం పంచభూతాల్లో అగ్నితత్వ లింగం. పురాణ కథనం ప్రకారం.. మార్గశిర మాసం, ఆరుద్ర నక్షత్రం రోజున అగ్ని రూపంలో శిలగా ఉద్భవించారని ప్రతీతి. క్కడ ఈ పర్వతాన్నే భగవత్ స్వరూపంగా భక్తులు భావిస్తారు.

భక్తులు 14 కిలోమీటర్ల దూరం ఈ పర్వతం చుట్టూ గిరి ప్రదక్షణ చేస్తూ భక్తితో కొలుస్తారు. ప్రతి పౌర్ణమికి దాదాపు పది లక్షల మంది భక్తులు ,కార్తీక పౌర్ణమి రోజున అయితే 50 లక్షల మంది గిరిప్రదక్షిణ నిర్వహిస్తారు. చిత్ర పౌర్ణమి నాడు కూడా లక్షలాదిమంది భక్తులు గిరిప్రదక్షిణ నిర్వహిస్తారు.

ఈ గిరి ప్రదక్షణ సమయంలో 14 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రాంతంలో కొలువైయున్న ఇంద్ర లింగం, అగ్ని లింగం, యమలింగం, నైరుతి లింగం, వరుణ లింగం, సూర్య లింగం, ఆది అన్నామలై లింగం, వాయు లింగం, కుబేర లింగం, చంద్ర లింగం, ఈశాన్య లింగం, అగ్ని లింగాలు ఉండి భక్తులచే కొలవ బడుతుంటాయి.

ఇక చరిత్రకి వచ్చినప్పుడు 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఈ ఆలయం ఉంది. తొమ్మిది గోపురాలు, నాలుగు దిక్కుల నాలుగు ముఖద్వారాలు కలిగి ఉండి ఈ ప్రాంగణం లోనే అనేక మండపాలు,అష్ట వినాయకులు,సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, అమ్మవారు తదితర ఉప ఆలయాలు కూడా నిర్మించబడి ఉన్నాయి. ఈ ఆలయం 9వ శతాబ్దం చోళుల కాలంలో ప్రాశస్యములోకి వచ్చినది.

తర్వాత విజయనగరం ప్రభువులైన సంగమ ,సాలువ , తులవ వంశం వారు ఈ దేవాలయంను అభివృద్ధి పరిచి ప్రాశస్యమునకు కారకులయ్యారు. ప్రసిద్ధి పొందిన ఈ అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఈరోజు మేము దర్శించుకుని అభిషేకంలో పాల్గొనడం చాలా సంతోష దాయకం.

**- దగ్గుబాటి వెంకటేశ్వరరావు**

**దగ్గుబాటి పురందేశ్వరి**

**(మాజీ మంత్రి)**

5

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 22, మే 2024



# ధాన్యం కొనుగోళ్లలో రూ.950 కోట్ల కుంభకోణం

- 'యు' ట్యాక్స్‌తో రైతులను దోచుకున్నారు
- రైస్ మిల్లర్లతో మంత్రి కుమ్మక్కయ్యారు
- ఇరిగేషన్ టోల్‌గేట్ త్వరలోనే బయటపెడతా
- బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

ధాన్యం కొనుగోళ్లలో రూ.950 కోట్ల కుంభకోణం జరిగిందని బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రెండు నుంచి నాలు గు కిలోలు అదనంగా ధాన్యం తీసుకుంటున్నారు. క్వింటాకు 10 నుంచి 12 కిలోలు కొల్లగొడుతున్నారు. అధిక ధాన్యం జోకడం తో వచ్చిన డబ్బులు ఎక్కడికి పోతున్నాయి. రూ.500 వందల కోట్లు వసూలు చేశారు. యూ ట్యాక్స్ వసూల్ చేస్తున్నారు. వంద కోట్లు కేసీ వేణుగోపాల్‌కు పంపించారు. సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్‌కు వ్యవసాయం గురించి తెలియదు అనుకుంటున్నా. రాష్ట్ర వ్యాప్తంగా ఆదేశాలు అమలయ్యేలా చూడాలని కోరారు.

## మిల్లర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు

రైస్ మిల్లర్లతో మంత్రి కుమ్మక్కు అయ్యారు. స్టాక్ రైస్ మిల్లర్ల దగ్గర ఉంటే వడ్డీ ప్రభుత్వం ఎందుకు కట్టాలి. మిల్లర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రూ.450 కోట్లు రైస్ మిల్లర్లు ఇచ్చారు. మొత్తం రూ.950 కోట్ల కుంభకోణం...యు ట్యాక్స్. మంత్రి ఇరిగేషన్ టోల్ గేట్ తరవాత చెబుతా. పీడీఎస్ బియ్యం రీ సైక్లింగ్ చేసి అమ్ముతున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదు...మంత్రి స్పందిస్తే ఆధారాలతో సహా బయటకు వస్తాయని తెలిపారు. సన్న వడ్లకే 500 బోనస్ అంటే కేసీఆర్ బాటలోనే ఈ ప్రభుత్వం పోతుందని, ప్రజానీకాన్ని మోసం చేస్తుందన్నారు. నా ప్రాంతానికి న్యాయం జరుగుతే చాలు అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనుకుంటున్నారు ఇది అమానుషం. సన్న వడ్లు నల్గొం డలో మాత్రమే ఎక్కువ పండిస్తారు. తెలంగాణలో 95 శాతం దొడ్డు వడ్లే పండిస్తారు. సీఎం దీనిపై వెంటనే ఆలోచించాలి.. యు టర్న్ సీఎం కావొద్దని వ్యాఖ్యానించారు.

# చంద్రబాబు విదేశీ పర్యటనపై సాక్షిలో తప్పుడు రాతలు

- చంద్రబాబు ఎక్కడికి వెళితే వీళ్లకు అవసరమా ?
- జగన్ రెడ్డిలా చంద్రబాబుపై కోర్టు ఆంక్షలు ఉన్నాయా?... జగన్ రెడ్డి విదేశాలకు వెళ్లాలంటే కోర్టు పర్మిషన్ తీసుకోవాలి
- చంద్రబాబు బయటకు వెళ్లాలంటే ఎవరి పర్మిషన్ తీసుకోవాలని లేదు
- పత్రిక, ఛానల్ ఉంది కదా అని అడ్డగోలు రాతలు చంద్రబాబుపై రాయించి బురద చల్లేందుకు చూస్తున్నారు
- తప్పుడు రాతలు రాసిన వారందరూ ఉచలు లేక్కలు పెడతారు
- అబద్ధాలతో నమ్మించాలనుకుంటే పిచ్చి భ్రమ అవుతుంది
- టీడీపీ నూటికి 1000 శాతం అధికారంలోకి రావడం ఖాయం
- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

మంగళగిరి, మహానాడు:

చంద్రబాబు విదేశీ పర్యటనపై సాక్షిలో తప్పుడు రాతలు విష ప్రచాం చేస్తున్నారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మండి పడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. జగన్ రెడ్డి చీకటి చేష్టలు అన్నీ చంద్రబాబుకు అంటగట్టి సాక్షిలో అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు విదేశీ పర్యటనపై తప్పుడు రాతలు రాస్తున్నారు. సాక్షి రాతలు, సాక్షిలో వచ్చే వార్తలు నిస్సిగ్గుగా ఉంటాయి. చంద్రబాబు ఎక్కడికి వెళితే వీళ్లకు అవసరమా ? సెక్యూరిటీ రీజన్ కారణంగా అన్ని విషయాలు బటయకు చెప్పరు. పనికిమాలిన మాఫియా బ్యాచ్ వైసీపీ, సాక్షి చెప్పాల్సిన అవసరం లేదు.

జగన్ రెడ్డిలా చంద్రబాబుపై కోర్టు ఆంక్షలు ఉన్నాయా?... జగన్ రెడ్డి విదేశాలకు వెళ్లాలంటే కోర్టు పర్మిషన్ తీసుకోవాలి. జగన్ రెడ్డి ఆస్తులను ఈడీ జప్తు చేసింది. పాస్ పోర్టును సీజ్ చేసింది. జగన్ రెడ్డిపై 13 సీబీఐ ఛార్జ్ షీట్‌లు ఉన్నాయి. చంద్ర బాబు బయటకు వెళ్లాలంటే ఎక్కడా పర్మిషన్ తీసుకోవాలని లేదు. చంద్రబాబు ప్రతి సంవత్సరం విదేశీ పర్యటనలకు వెళ్తారు.. అదే విధంగా ఈ సంవత్సరం వెళ్లారు. జగనన్ రెడ్డి లండన్ వెళ్తున్నానని చెప్పాడు.. కాని జగన్ రెడ్డి విమానం ఎక్కడ ల్యాండ్ అయ్యింది.. దానికి జగన్ రెడ్డే వివరణ ఇచ్చుకోవాల్సి ఉంది.

పత్రిక, ఛానల్ ఉంది కదా అని అడ్డగోలు రాతలు చంద్రబాబుపై రాయించి బురద చల్లేందుకు చూస్తున్నారు. జగన్ రెడ్డి కాడ ఉన్నట్లు లక్షల కోట్లు నల్లధనం చంద్రబాబు వద్ద లేదు. జగన్ రెడ్డి పెట్టించిన పనికిమాలిన కేసుల్లో ఒక్క రూపాయి కూడా నిరూపణ కాలేదు. చంద్రబాబు మచ్చలేని చంద్రుడు. చంద్ర బాబుకు ఏ అవినీతి అంటదు... అంటించలేరు. జగన్ దగ్గర ఉన్న తాబేదారులతో చంద్రబాబును జైలుకు పంపి శునకానందం పొందారు. అంతకు మించి ఏమి చేయలేరు.



తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.43 వేల కోట్లు దోచుకున్నాడు జగన్ రెడ్డి... జగన్ రెడ్డి పై సీబీఐ ఛార్జ్ షీట్ లు వేసింది. సూట్కేస్ కంపెనీలు, షెల్ కంపెనీలు అనే పదాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు పరిచయం చేసింది జగన్ రెడ్డి. జగన్ రెడ్డి పెద్ద ఆర్థిక ఉగ్రవాది, ఆర్థిక నేరస్తుడు అందుకే 16 నెలలు జైల్లో ఉన్నాడు. జగన్ రెడ్డి లండన్ ఎందుకు పారిపోయాడో తానే చెప్పాలి.

ఎన్నికల తరువాత టీడీపీ నేతలు మాట్లాడటం లేదని అనడానికి సిగ్గుండాలి. పోలింగ్ తరువాత తేలు కుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నది వైసీపీ నేతలే. జగన్ రెడ్డి నుండి కింది స్థాయి నాయకులు వరకు పత్తా లేకుండా పోయారు. కౌంటింగ్ ఏజెంట్లుగా ఎవరూ కూర్చోరని పనికిమాలిన మంత్రులు మాట్లాడుతున్నారు తప్పా... నియోజకవర్గాల్లో ఎవరికి తాము గెలుస్తామన్న నమ్మకం లేదు.

జగన్ రెడ్డి చేస్తున్న తప్పిదాలు, పోలింగ్ తరువాత జరిగిన హింసపై సీఈసీకి లెటర్ లు పెట్టాం. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అడ్డగోలుగా తాబేదారులకు బిల్లులు చెల్లించాలని చూస్తే దానిపై గౌవర్నర్ కు మా నాయకుడు లెటర్ రాశాడు. వైసీపీ నేతలు ఎన్నికల తరువాత నోరు తెరవలేదు. అందరూ పారిపోతున్నారు. ప్రజలు సైకో ప్రభుత్వాన్ని తరిమి కొట్టడానికి డిసైడ్ అయ్యి భారీగా ఓట్లు వేయడానికి తరలివచ్చారు.

పేపర్, ఛానల్ ఉందని ఇష్టం వచ్చినట్లు రాస్తే తప్పకుండా రాబోయే రోజుల్లో శిక్ష పడుతుంది. తప్పుడు రాతలు రాసిన వారందరూ ఉచలు లేక్కలు పెడతారు. అబద్దాలతో అందరిని నమ్మించాలనుకుంటే అది పిచ్చి భ్రమే అవుతుంది. ఒకే అబద్దాన్ని పది సార్లు రాసి రాసి నమ్మించాలనుకుంటే అది మీ మూర?త్వం అవుతుంది. అది తిరిగి మీ మెడకే చుట్టుకుంటుంది. టీడీపీ కూటమి నూటికి 1000 శాతం అధికారంలోకి రాబోతుంది. దీన్ని ఎవరూ ఆపలేరు

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో డ్రామా

- కాంగ్రెస్‌ను ప్రమోషన్ చేసుకునేందుకే...
- ప్రజలను దగా చేయడమే ఆ పార్టీ ఉద్దేశం
- హామీలు నెరవేర్చి సంబరాలు చేయండి
- నాడు కేసీఆర్...నేడు రేవంత్ సెంటిమెంట్‌తో ఆటలు
- బీజేపీ మీడియా ఇన్‌చార్జ్ ఎన్.వి.సుభాష్

హైదరాబాద్, మహానాడు:

హామీలు నెరవేర్చకుండా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో కాంగ్రెస్ పార్టీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతిని ధి, మీడియా ఇన్‌చార్జ్ ఎన్.వి.సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీవి బోగస్ మాటలేనని, ప్రజలను దగా చేయడమే వారి ఉద్దేశమని మండిపడ్డారు. ఎన్నికల ముందు రైతులు ఎంత ధాన్యం పండిరచినా వరిపంటకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అంటూ దగా చేస్తున్నారు.

రాష్ట్రంలో దొడ్డు వడ్లు పండిరచే మెజార్టీ రైతులకు మొండిచెయ్యి చూపించారు. కష్టించి పండిరచిన ధాన్యాన్ని కొనకుండా అకాల వర్షాలపాలు చేసింది అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు రైతుభరోసా ఇవ్వలేదు. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇచ్చింది లేదు. రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ అన్నారు..ఆగస్టు పేరుతో పంగనామం పెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.

## పార్టీ ప్రమోషన్ కోసమే దశాబ్ది ఉత్సవాలు

కేబినెట్ మీటింగ్‌లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది దినోత్స వాలను నిర్వహించేందుకు సోనియా గాంధీని ఆహ్వానిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ నిర్వహించేది దశాబ్ది ఉత్సవాలా? దశ దిశ లేని కాంగ్రెస్ పార్టీ పాలన వైఫల్యాలను కప్పిపు



చ్చుకునే ఉత్సవాలా? చెప్పాలని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో సుమారు రూ.500 కోట్లు దుర్వినియోగం చేసింది. నాడు రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందుల్లో చిక్కుకుంటే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో పార్టీ ప్రమోషన్లకు ప్రజల సొమ్మును దారిమళ్లించారు. ఇప్పుడు అదే పంథాతో కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందన్నారు.

## సమస్యలు తీర్చి సంబరాలు చేయండి

బీజేపీ తెలంగాణకు ఎప్పుడూ వ్యతిరేకం కాదు. 2014లో తెలంగాణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పుడు సంపూర్ణ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. గ్యారంటీలు, హామీలు నెరవేర్చకుండా రైతులను క్షోభ పెడుతూ, ప్రజలను ఇబ్బందులు పెడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలనుకోవడం సరికాదు. సమ స్యలు తీర్చకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయాలను కుంటున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. కేవలం స్వార్థపూరిత రాజకీయాల కోసం ప్రజలను సెంటి మెంట్ అస్త్రంగా వాడుకోవాలనుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ముందు ప్రజల సమస్యలు తీర్చి సంబురాలకు వెళ్లాలని డిమాండ్ చేశారు.

# రైతులతోనే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం

- గ్యారంటీలపై కేబినెట్‌లో చర్చ జరిగిందా?
- నమ్మించి ఓట్లేయించుకుని వారి గొంతు కోశారు
- ఆరు గ్యారంటీలపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది
- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

హైదరాబాద్, మహానాడు:

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. ఎన్నికల ముందు వరి పంటకు 500 బోనస్ ఇస్తామని చెప్పి ఓట్లు దండుకోవడం కోసమే మోసం చేశారు. ఇప్పుడు సన్న బియ్యం పంటకు మాత్రమే బోనస్ రూ.500 ఇస్తామని చెబుతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు. తడిసిన ధాన్యం వద్దకు ఇప్పటివరకు కాంగ్రెస్ మంత్రులు వెళ్లలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి ఇతర రాష్ట్రాలకు మంత్రులు వెళుతున్నారు. తడిసిన వడ్లను ఇప్పటి వరకు ఒక్క కిలో కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదు. అధికారంలోకి వస్తే రైతుబంధు రూ.15 వేలు, రైతు



కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్న అంశంపై కేబినెట్ మీటింగ్‌లో చర్చ జరిగిందా? అని ప్రశ్నించారు. తమ అవసరాల కోసమే కేబినెట్ మీటింగ్ పెట్టుకున్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గొంతు కోసింది.. మంత్రులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులతో పతనం తప్పదని స్పష్టం చేశారు. అతి తక్కువ సమ యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిం దని, మోసం చేస్తే బండకేసి కొట్టాలని రేవంత్‌రెడ్డి అన్నారని, ఇప్పుడు ఎవరిని బం డకేసి కొట్టాలో చెప్పాలని నిలదీశారు. రైతుబంధు ఎప్పుడు ఇవ్వాలో ప్రభుత్వా నికి తెలియడం లేదని వ్యాఖ్యానించారు.

# ఆరోగ్యశ్రీలో కూడా జగన్ నాటకమే

- కమీషన్లు దండుకుని ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన ఘనత జగన్ రెడ్డిదే
- బకాయిలు కట్టని ప్రభుత్వం... ఆరోగ్య శ్రీ సేవలను నిలిపేసిన ప్రైవేట్ ఆసుపత్రులు
- కేంద్రం నుండి వచ్చిన నిధులను దారి మళ్లించిన జగన్ రెడ్డి
- ఆసుపత్రులకు బిల్లులు చెల్లించకుండా.. అస్మదీయులకు రూ. 15వేల కోట్ల వరకు కట్టబెట్టిన జగన్ రెడ్డి
- ఓట్లకోసం డాక్టర్లను వాడుకుని గ్రామాల్లో ప్రచారం
- ఓటమి భయంతో రాష్ట్రంలో రక్తపాతం సృష్టించిన వైసీపీ నేతలు
- అరాచకం సృష్టించి వైసీపీ నేతలు.. బుద్ధి లేకుండా బయటకు వచ్చిన మాట్లాడుతున్న వైసీపీ నేతలు జోగి, అంబటి
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

మంగళగిరి, మహానాడు:

ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన ఘనత జగన్ రెడ్డిదే.. ప్రజల ఆరోగ్యాన్ని జగన్ గాలికి వదిలేశాడు. ఆసుపత్రులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు రూ.1500 కోట్లు చెల్లించ కుండా.. దాదాపు రూ.15000 కోట్లు తన అస్మదీయులకు తరలించాడు. ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీని నిలిపివేయటం జగన్ పాలన వైఫల్యానికి సాక్ష్యమని మాజీ మంత్రి దేవినేన ఉమా మహేశ్వరరావు మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు.

దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ..ఆరోగ్య శ్రీ బకాయిలపై వైసీపీ ప్రభుత్వం స్పందించడంలేదు. దాదాపు 15 నెలలుగా ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ఒప్పందం ప్రకారం 45 రోజుల్లో బిల్లులు చెల్లించాలి. బిల్లులు రాకపోవడంతో ఆరోగ్య శ్రీ సేవలను ఆసుపత్రులు నిలిపేశాయి. బకాయిలు చెల్లించాలని ప్రభుత్వానికి పలు మార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదు. ఆసపత్రులకు డబ్బులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వడంపై పేదల ఆరోగ్యం పట్ల జగన్ కు ఉన్న చిత్త శుద్ధి ఏంటో అర్థం అవుతుంది.

చంద్రబాబు పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేశారు. ఎన్టీఆర్ వైద్యం సేవ పథకం కింద నిధుల్లో 45 శాతం రోగికి ఆసుపత్రి ఖర్చులకు ఇచ్చేవాళ్లం, 35 శాతం సర్జరీలకు డాక్టర్లకు ప్రోత్సహకంగా ఇచ్చేవాళ్లం, 25 శాతం ఖాతాల్లో



ఉంచి అవసరాలను బట్టి బోధన ఆసుపత్రులకు కేటాయించి పేదల ఆరోగ్యాన్ని కాపడటానికి చర్యలు తీసుకున్నాం. నేడు అడ్మిన్ట్రేషన్ ఆసుపత్రులు 13, మానిటరింగ్ ఆసుపత్రలు 16 అంటూ అసలు అర్థం కాకుండా కొడి కత్తి డాక్టర్ ను ఆసుపత్రి కమిటీలకు చైర్మన్ గా పెట్టి పేదల ఆరోగ్యంతో ఆడుకున్నారు. 1000 కోట్లకు పైగా కొట్టేశారు.

కోడి కత్తి డాక్టర్ రికమండ్ చేసిన ఆసుపత్రులకు ముఖ్యమంత్రి కార్యాలయం బిల్లులు క్లియర్ చేస్తే వాటిల్లో కూడా పర్సంటేజీలు దోపిడీలకు పాల్పడ్డారు. నేడు కట్టే ఆసుపత్రులు, మెడికల్ కాలజీల్లో రూ.300 కోట్లు కమీషన్ లు దండుకున్నారు. ఆ డబ్బులు కట్టినా నేడు ఆరోగ్య శ్రీ సేవలు ఆగేవి కావు. జగన్ రెడ్డి అనుంగుల దోపిడీకి అడ్డులేకుండా పోయింది. 104 సేవలను నీరుగార్చారు. 108 సేవలను గాలికొదిలేశారు. ఫ్యామిలీడాక్టర్, సురక్ష పేర్లు పెట్టుకుని సేవలు మరిచారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు. దాదాపు 30వేల మంది మరణానికి కారణమైయ్యారు.


ఓట్లు దండుకోవడానికి డాక్టర్లను వాడుకుని గ్రామాలకు పంపి ప్రచారం చేయించారు. వీటిపైన సమీక్షిస్తాం. తప్పకుండా చర్యలు ఉంటాయి. పర్సంటేజీల కోసం మీ ముఖ్యమంత్రి కార్యాలయంలో ఎవరెవరికి ఏం చేశారో అవి అన్నీ బట్టబయలు అవుతాయి. పీఎమ్జేవై కింద ఒక్కోక్క ఫ్యామిలీకి కేంద్రం నుండి వచ్చి రూ.ఐదు లక్షలను ఏం చేశారో లెక్కల్లో కనిపించడంలేదు. ఈ వాస్తవాలను బయటపెడతాం. వెంటనే చీఫ్ సెక్రటరీ, హెల్త్ సెక్రటరీలు స్పందించి ఆసుపత్రులకు కట్టాల్సిన బకాయిలను కట్టాలి. పేదల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి.

రాష్ట్రంలో రక్తపాతం సృష్టించి.. 10 రోజుల తరువాత బయటకు వచ్చిన వైసీపీ నేతలు జోగి రమేష్, అంబటి రాంబాబులు బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారు. టీడీపీ నేతలపై నోరు పారేసుకుంటున్నారు. వైసీపీ నేతల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అరాచకాలకు కారకులైన వారిని వెంటనే సిట్ అధికారులు అరెస్ట్ చేయాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 22, మే 2024

## ఆరోగ్యశ్రీ కొనసాగించేలా ఆదేశాలివ్వాలి

- టీడీపీ వచ్చాక మూడు వాయిదాల్లో బకాయిలు
- జగ్గంపేట టీడీపీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట, మహానాడు: టీడీపీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ మంగళవారం విలేఖరుల సమావేశంలో మాట్లా డారు. ప్రభుత్వం ప్రైవేట్ ఆసుపత్రులకు రూ.1500 కోట్లు బకాయి ఉందనే వార్తలు వస్తున్నాయి. బుధవారం నుంచి అరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెబుతున్నాయి.

పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆరోగ్య శ్రీ కొనసా గించే విధంగా ప్రభుత్వం పరంగా పేమెంట్స్ ఇచ్చి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక మూడు వాయిదాల్లో బకాయిలు చెల్లిస్తామని పార్టీ తరుపున హామీ ఇస్తున్నాం. ఆరోగ్య శ్రీని ప్రైవేట్ ఆసు పత్రుల యాజ మాన్యాలు కొనసాగించాలని కోరుతున్నామని తెలిపారు.



## రూ.500 బోనస్‌పై సన్నాయి నొక్కులా?

- ఓట్ల నాడు ఒక మాట...నాట్ల నాడు మరోమాటా?
- ఇది కపట కాంగ్రెస్ మార్కు మోసం
- ప్రజాపాలన కాదు..రైతు వ్యతిరేక పాలన
- కాంగ్రెస్ సర్కారుకు కౌంట్‌డౌన్ మొదల్కెంది
- ట్విట్టర్ వేదికగా కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, మహానాడు: గ్యారంటీ కార్డులో వరి పంటకు రూ.500 బోనస్ అని ప్రకటించి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కుతారా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ట్విట్టర్ వేదికగా రైతులపై రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్న తీరుపై ఆయన స్పందించారు. ప్రచారంలో ప్రతి గింజకు అని ఊదరగొట్టి ప్రభుత్వంలోకి రాగానే చేతులెత్తేస్తారా? ఇది ప్రజాపాలన కాదు.. రైతు వ్యతిరేక పాలన అని ధ్వజమెత్తారు.

నిన్నటిదాకా సాగునీరు ఇవ్వక చావగొట్టారు..కరెంట్ కోతలతో పంటలను ఎండగొట్టారు..కష్టించి పండిరచిన ధాన్యాన్ని కొనకుండా అకాల వర్షాలపాలు చేసి ఆగం చేశారు.. ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు రైతుభరోసా అన్నారు.

ఇవ్వలేదు. వ్యవసా య కూలీలకు రూ.12 వేలు వేయలేదు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదు. నేడు బోనస్ విషయంలో కూడా ప్రభుత్వ బోగస్ విధానాన్ని బయటపెట్టారు. ఓట్ల నాడు ఒకమాట... నాట్ల నాడు మరోమాట చెప్పడమే కాంగ్రెస్ నైజం. అసెంబ్లీ ఎన్నికల్లో గాలిమాటలతో గారడీ చేసింది.. కాంగ్రెస్ పార్టీ. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు డబ్బాలో పడగానే.. నాలుగు కోట్ల ప్రజల సాక్షిగా తన నిజస్వరూపాన్ని బయటపెట్టింది. కాంగ్రెస్ సర్కారు ఎద్దేడ్సిన యవుసం..రైతేడ్చిన రాజ్యం నిలబడదు. నమ్మి ఓటేసినందుకు రైతుల గొంతు కోసిన కాంగ్రెస్ సర్కారును అన్నదాతలు ఇక వదిలిపెట్టరు..పల్లె పల్లెనా ప్రశ్నిస్తారు. తెలంగాణ వ్యాప్తంగా నిలదీస్తారు..కపట కాంగ్రెస్‌పై సమర శంఖం పూరిస్తారు. నేటి నుంచి రైతన్నల చేతిలోనే కాంగ్రెస్ సర్కారుకు కౌంట్ డౌన్ మొదల్కెందని వ్యాఖ్యానించారు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- లోయలో పడిన వ్యాన్..18 మంది మృతి
- తునికాకు సేకరణకు వెళ్లి వస్తుండగా ఘటన

ఛతీస్‌గఢ్, మహానాడు: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కవర్ధ జిల్లాలో మంగళవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 18 మంది ఆదివాసీలు మృతిచెందారు. తునికాకు సేకరణ కోసం వెళుతున్న ఆదివాసీలు ప్రయాణిస్తున్న వ్యాన్ అదుపు తప్పి 20 అడుగుల లోయ లో పడిరది. ఆ వాహనంలో 40 మంది వరకు ఉన్నట్లు స్థానికులు చెబుతు న్నారు. అందరూ తునికాకు సేకరణ ముగించుకుని తిరిగి సెమ్హార గ్రామం వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మొత్తం 18 మంది మృతిచెందగా వారిలో 14 మంది మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే కవర్ధ జిల్లా కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం విజరుశర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని ప్రకటించారు.




## ఇక బస్సు సర్వీసులోకి ఊబర్

- ఢిల్లీ, కోల్‌కతాలో కూడా

ఇప్పటివరకూ కార్లు, టూ వీలర్ సర్వీసులకే పరిమితమైన ఊబర్ ఇకపై బస్సు సర్వీసులో సైతం అడుగుపెడుతోంది. ఢిల్లీ నుంచి తొలి అడుగు వేయనుంది. కోల్‌కతాలో కూడా ఊబర్ సర్వీసును ప్రయోగాత్మకంగా చేపట్టనున్నారట.

దేశ రాజధాని నగరం ఢిల్లీలో తొలుత ఈ సేవలను ప్రారంభించనుంది ఢిల్లీ ప్రీమియం బస్ స్కీమ్ కింద ఇకపై బస్సులను ఊబర్ సంస్థ నడపనుంది. ఈ మేరకు ఢిల్లీ రవాణా మంత్రిత్వ శాఖ నుంచి తాజాగా లైసెన్స్ అందుకుంది. ఈ తరహా లైసెన్స్ జారీ చేసిన తొలి రవాణా శాఖ ఢిల్లీనే. దీన్ని అందుకున్న తొలి అగ్రిగేటర్‌గా ఉబర్ నిలిచింది.

ఏడాదిగా ఢిల్లీ -ఎన్‌సీఆర్‌తో పాటు, కోల్‌కతాలోనూ ప్రయోగాత్మకంగా ఈ సేవలు నడుపుతున్నామని ఉబర్ షటిల్ ఇండియా హెడ్ అమిత్ దేశ్ పాండే చెప్పారు. ఢిల్లీ లో బస్సులకు విపరీతమైన డిమాండ్ ఉన్నట్లు గమనించామన్నారు. ఇప్పుడు అధికారికంగా తమ సేవలను దిల్లీలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఒక్కో సర్వీసులో 19-50 మందిప్రయాణించడానికి వీలుంటుందని తెలిపింది.




## రాయదుర్గంలో ఎన్ఐఏ సోదాలు

అనంతపురం, మహానాడు: అనంతపురం జిల్లా రాయదుర్గంలో ఎన్ఐఏ సోదాలు నిర్వహించింది. రిట్కెర్డ్ హెడ్ మాస్టర్ అబ్దుల్ ఇంట్లో ఈ తనిఖీలు జరిగాయి. బెంగళూరులో నివాసం ఉంటున్న అబ్దుల్ కుమారులు గత కొంతకాలంగా కనిపించకుండా పోయారు. వారికి ఉగ్రవాదులతో సంబంధాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో అధికా రులు ఆరా తీశారు. ఈ నేపథ్యంలో నాగుల బావిలోని తండ్రి అబ్దుల్ ఇంటిని నిశితంగా పరిశీలించారు.

## నేడు అల్పపీడనం : 4 రోజులు వర్షాలు

నైరుతి బంగాళాఖాతంలో నేడు అల్పపీడనం ఏర్పడనుంది. ఈ నెల 24వ తేదీకి అది వాయుగుండంగా మారి.. ఆ తర్వాత తుఫానుగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అనంతరం ఒడిశా, ప.బెంగాల్ తీరాల వైపు పయనిస్తుందని అంచనా వేసింది. ఇదే జరిగితే ఏపీకి తుఫాను ముప్పు లేదని తెలిపింది. అల్పపీడనం ఏర్పడిన తర్వాతే దీనిపై స్పష్టత వస్తుందన్నారు. ఇక ద్రోణి ప్రభావంతో ఏపీ, తెలంగాణలో 3-4 రోజులు వర్షాలు కురవనున్నాయి.

## ఉద్యోగినితో మాట్లాడొద్దని డీఈవో హుకుం

- 20 రోజులుగా నేలపైనే కూర్చుంటూ నిరసన

తెలంగాణ: మహబూబాబాద్ విద్యాశాఖలో 2017 నుంచి అవుట్ సోర్సింగ్ అటెండర్‌గా పనిచేస్తున్న పార్వతి అనే ఉద్యోగిని రెన్యూవల్‌కు



సంబంధించిన ఫైల్ తిరస్కరించి ఆమెను విధులకు రావొద్దంటూ డీఈవో రామారావు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా ఆమెతో ఎవరూ మాట్లాడొద్దని తెలిపారు. దీంతో పార్వతి 20 రోజులుగా ఆఫీసుకు వస్తూ నేల మీదే కూర్చుంటూ ఎవరూ మాట్లాడటం లేదంటూ బాధను చెప్పుకుంది.

## చంద్రబాబు సీఎం కావాలని పూజలు

- రాచకొండ లక్ష్మయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం
- గుంటూరు అభ్యర్థుల గెలుపు కోసం మొక్కులు

గుంటూరు: చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటూ నగరం లోని 51వ డివిజన్‌లోని రాముల వారి సన్నిధిలో మంగళవారం టీడీపీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టాబత్తిన చిట్టిబాబు, 51 డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి పాల్గొన్నారు. ఎంపీగా పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ నుంచి పిడుగురాళ్ల మాధవి, తూర్పు నుంచి నశిర్ అహ్మద్ గెలవాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దయారత్నం, జిల్లా కార్యదర్శి మల్లంపూడి శ్రీనివాస రావు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి మహంకాళి నరసింహా రావు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి బొంత ల సాయి, వికలాంగుల రాష్ట్ర కార్యదర్శి కోక బాలాజీ, టీడీపీ జిల్లా బీసీ సీనియర్ నాయకులు జబ్బు సైదులు, జిల్లా విశ్వ



బ్రాహ్మణ సంఘం కార్యదర్శి జంపని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## చెప్పుల వ్యాపారుల ఇళ్లలో రూ.100 కోట్లు

- విస్తుపోయిన ఐటీ అధికారులు
- ఆగ్రాలో 14 ప్రాంతాల్లో సోదాలు

ఉత్తరప్రదేశ్: చెప్పుల వ్యాపారులే లక్ష్యంగా ఐటీ శాఖ అధికారులు ఉత్తరప్రదేశ్‌లో సోదాలు నిర్వహించారు. చెప్పుల వ్యాపారుల ఇళ్లల్లో ఏ మూలన చూసినా నోట్ల కట్టలే దర్శనమివ్వడంతో అధికారులు షాక్



అయ్యారు. ఆగ్రాలోని ముగ్గురు చెప్పుల వ్యాపారులకు చెందిన 14 ప్రాంతాల్లో ఐటీ సోదాలు నిర్వహించగా కోట్ల కొద్దీ డబ్బును గుర్తించారు. కేవలం 42 గంటల్లోనే రూ.100 కోట్లు స్వాధీనం చేసుకున్నారు.

## గ్రామాలను జల్లెడ పడుతున్న పోలీసులు

- కౌంటింగ్ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు
- సమస్యాత్మక ప్రాంతాలలో అణువణువునా తనిఖీలు

సత్తెనపల్లి, మహానాడు: కౌంటింగ్‌కు సమయం దగ్గర పడుతుండటంతో సత్తెనపల్లి నియోజకవర్గంలోని గ్రామాలను పోలీసులు జల్లెడపడుతున్నారు. సత్తెనపల్లి సర్కిల్ సీఐ రాంబాబు తన సిబ్బందితో అల్లర్లకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలలో భాగంగా అప్రమత్తమయ్యారు. బాంబులు, కత్తులు, మారణాయుధాలు, కర్రలు, గొడ్డలు రాళు ఏమైనా దొరుకుతాయేమోనని కంపలు, గుట్టలు, కొట్టాలు, చెత్త దిబ్బలు, రహస్య ప్రదేశాలను పరిశీలిస్తున్నారు. కౌంటింగ్ సందర్భంగా హింసాత్మక ఘటనల కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రధాన ప్రాంతా లలో అన్నిచోట్లా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ముప్పాళ్ల మండలం తొండపి, సమస్యాత్మక గ్రామాలలో తనిఖీ చేశారు.

### ప్రత్యేక నిఘా

తనిఖీల సందర్భంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ యువత అనవసరమైన గొడవలకు పాల్పడి వారి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. గత కేసుల్లో చాలామంది విద్యార్థులు ఉన్నారని, వారిని కూడా అరెస్టు చేస్తామని తెలిపారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో చెలరేగిన గొడవలు, అల్లర్లకు పాల్పడిన వారి మీద ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతా లలో తన సిబ్బందితో విస్తృతంగా సోదాలు



నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాత కేసులు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచామని వివరించారు. ఎవరైనా రెండు మూడు కేసులతో సంబంధం కలిగి ఉంటే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు అవుతాయని, రౌడీ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని వివరించారు. వాహనదారుల దగ్గర బండి ల్కెసెన్స్ పత్రాలు లేకపోయినా, నెంబర్ ప్లేట్స్ లేకపోయినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సీసీ కెమెరాలు, వీడియోల ఆధారంగా కూడా గొడవలకు పాల్పడిన వారిని గుర్తించి అరెస్టు చేస్తామని వివరించారు.


జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 22, మే 2024

# విత్తనాల షాపు ముందు నో స్టాక్ బోర్డులు

- పంట సాగుకు ముందే కొరత
- రైతులకు తప్పని అగచాట్లు

హైదరాబాద్, మహానాడు:

రైతులకు విత్తనాలను సకాలంలో సరఫరా చేయాలని మంత్రి తుమ్మల ఆదేశం చినా పరిస్థితి మరోలా ఉంది. విత్తనాల కోసం రైతుల అగచాట్లు తప్పడం లేదు. పంట సాగుకు ముందే విత్తనాల షాపు ముందు నో స్టాక్ బోర్డులు దర్శన మిస్తున్నాయి. రైతులు బారులు తీరి కనిపిస్తున్నారు. విత్తనాలు దొరుకకపోవడం తో సోమవారం అదిలాబాద్‌లో ఆందోళనకు దిగారు. దీంతో విత్తన దుకాణం ఎదుట పోలీసు పహారా కూడా ఏర్పాటు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల




ప్రచారంలో కాంగ్రెస్ వస్తే పాత రోజులు వస్తాయని కేసీఆర్ చెప్పిన మాటలు ఒక్కొక్కటిగా నిజం అవుతున్నాయని అంటున్నారు.

## నర్సింగ్ సిబ్బందిని గాలికొదిలేశారు...

- పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలి
- మాజీ మంత్రి హరీష్‌రావు ట్వీట్

హైదరాబాద్, మహానాడు:



కొత్తగా నియమితుల్కెన 4000 మంది నర్సింగ్ సిబ్బందికి నాలుగు నెలల పెండిరగ్ జీతాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఎక్స్ వేదికగా మాజీ మంత్రి హరీష్‌రావు కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన 7 వేల మంది నర్సింగ్ ఆఫీసర్ల రిక్రూట్‌మెంట్ ఘనతను తన ఖాతాలో వేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం..నాలుగు నెలలుగా వారికి జీతాలు మాత్రం చెల్లించడం లేదన్నారు. ఎల్బీ స్టేడియం వేదికగా అట్టహాసంగా నియామకపత్రాలు అందించి తర్వాత గాలికివదిలేసిందని మండిపడ్డారు. దీంతో జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులతో అష్టకష్టాలు పడుతున్నారని తెలిపారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్న ట్లు లేని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవాలు గుర్తించి పెండిరగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాలను తక్షణం చెల్లించాలని కోరారు.

## సీసీఎస్ ఏసీపీ ఇంటిపై
# ఏసీబీ దాడులు

- ఆదాయానికి మించి ఆస్తుల ఆరోపణలు
- ఏకకాలంలో ఆరు చోట్ల సోదాలు

హైదరాబాద్:

హైదరాబాద్‌లో సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు ఇంట్లో మంగళవారం ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు



కలిగి ఉన్నారని ఆరోపణల నేపథ్యంలో తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోం ది. హైదరాబాద్ అశోక్‌నగర్‌లోని ఇంటితో పాటు ఏకకాలంలో ఆరు చోట్ల సోదాలు చేపట్టింది. సాహితీ ఇన్ ఫ్రా కేసులో విచారణ అధికారిగా ఉమామహే శ్వరరావు ఉన్నారు. ఈ ఏసీబీ సోదాలకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## జూనియర్ డాక్టర్ల సమ్మె నోటీసు

**తెలంగాణ:** తమ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే బుధవారం నుంచి విధులు బహిష్కరించి సమ్మెకు దిగుతామని జూనియర్ డాక్టర్లు ప్రకటించారు. ఈ మేరకు వైద్య విద్య డ్కెరెక్టర్ ఎస్.వాణికి జూడాల సంఘం నేతలు మంగళవారం నోటీసులు అందజేశారు. స్టైఫండ్స్ ప్రతినెలా సమయానికి ఇవ్వాలని, బకాయిలు




చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రత కల్పించాలని, అవుట్ పోస్టులను ఏర్పాటు చేయాలని, ఇతర డిమాండ్లను నెరవే ర్చాలని కోరుతున్నారు.

# ప్రభుత్వం నడపడం పెద్ద టాస్కే

- కానీ నడిపించగలిగే నాయకుడు ఉండడమే మన అదృష్టం
- జగన్మోహన్ రెడ్డి పోవడమే ఈ రాష్ట్రానికి పెద్ద పరిష్కారం
- బంగారం లాంటి రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరి చేశాడు
- అమరావతిని పునర్ నిర్మించాలి... పోలవరాన్ని స్టార్ట్ చేయాలి
- క్షణం తీరిక తీసుకునే వ్యక్తి కాదు చంద్రబాబు నాయుడు
- అదితి గజపతిరాజు, విష్ణుకుమార్ రాజు, ధర్మరాజు, నేను అసెంబ్లీలో అడుగు పెడతాం
- నర్సాపురం పార్లమెంట్ సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామకృష్ణం రాజు

విజయనగరం:

బంగారం లాంటి రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి కుక్కలు చింపిన విస్తరి చేశాడని, రానున్న రోజుల్లో ప్రభుత్వాన్ని నడపడం అన్నది నల్లేరు మీద నడక కాదని... ముళ్ళబాటపై ప్రయాణమేనని నరసాపురం పార్లమెంట్ సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు అన్నారు. కానీ క్లిష్ట పరిస్థితుల్లోనూ సమర్ధవంతంగా ప్రభుత్వాన్ని నడిపించ గలిగే నాయకుడు ఉండడమే మన అదృష్టమని తెలిపారు. కచ్చితంగా రాబోయే రోజులన్నీ మంచి రోజు లేనని ధైర్యంగా చెప్పగలనని పేర్కొన్నారు.

విజయనగరం పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, కూటమి అసెంబ్లీ అభ్యర్థులు అదితి గజపతిరాజు, విష్ణు కుమార్ రాజు, ధర్మరాజులతో కలిసి రఘురామకృష్ణం రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... ఈ ముఖ్యమంత్రి పోవడమే రాష్ట్రానికి పెద్ద పరిష్కారం అన్నారు. రాష్ట్రంలో పరిష్కరించాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయన్న ఆయన ఏకకాలంలో అమరావతిని పునర్ నిర్మించాలని, పోలవరం పనులను యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలన్నారు.

గత ఐదేళ్లలో పోలవరం పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి అన్నది వాయు వేగంతో జరగాలని, క్షణం తీరిక తీసుకొని వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు కాదని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ఆయన టీం తోనే వాయువేగంతో అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు కూడా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రకటించారని గుర్తు చేసిన రఘురామ కృష్ణంరాజు, అభివృద్ధి ద్వారా వచ్చే ఆదాయం తోనే ఆయన వాటిని అమలు చేయనున్నారని తెలిపారు.

### పెద్ద మెజారిటీతో కూటమి విజయం ఖాయం

రాష్ట్రంలో పెద్ద మెజారిటీతో కూటమి విజయం సాధించడం ఖాయమని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. కూటమికి 125 స్థానాలకు తక్కువ కాకుండా వస్తాయన్న ఆయన, పోలింగ్ సరళిని పరిశీలిస్తే 125 స్థానాలకు పైగానే గెలిచే అవకాశం ఉందన్నారు. కూటమికి 125 స్థానాలకు పైగానే వస్తాయని వైకాపా నేతలే పందాలు కాస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి భస్మాసురుడి వంటి వాడని అతడి నెత్తిపై అతడే చేయి పెట్టుకున్నాడని ఒక ప్రశ్నకు సమాధానంగా రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

జగన్మోహన్ రెడ్డి మాయమాటలను విశ్వసించి ప్రజలు ఎంతో భారీ మెజారిటీతో ఆయన్ని గెలిపిస్తే, చేజేతులా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తాడని కానీ అసెంబ్లీకి మాత్రం రాడని చెప్పారు. ఈ మాటలు వింటే ఒక పూట వస్తారేమో కానీ అసెంబ్లీ సమావేశాలలో మాత్రం జగన్మోహన్ రెడ్డి పాల్గొనరని రఘురామకృష్ణం రాజు తేల్చి చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నో దారుణాలు, అన్యాయాలను చేశారని మండిపడ్డారు.

### పైడితల్లి అమ్మవారు, అతిథి గజపతి రాజు విజయనగరానికి రప్పించారు

పైడితల్లి అమ్మవారు, అతిధి గజపతిరాజు నన్ను విజయనగరానికి రప్పించారని రఘురామకృష్ణం రాజు తెలిపారు. గత రెండు సంవత్సరాల క్రితం పైడితల్లి అమ్మవారిని దర్శించుకొమ్మని ఒక సిద్ధాంతి సూచించారని, కానీ నాకు అమెరికాకు వెళ్లడానికి వీసా ఉన్నప్పటికీ... ఒక ఎంపీగా విజయనగరం రావడానికి మాత్రం వీసా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పైడితల్లి అమ్మవారు మీ కుల దైవమని వెళ్లి దర్శించుకోవాలని సిద్ధాంతి సూచించిన తర్వాత అప్పటినుంచి అమ్మ వారిని






దర్శించుకోవాలని ఎదురు చూశానని తెలిపారు .

ఇప్పటికీ అమ్మవారి దయవల్ల కుదిరిందన్నారు. ప్రతి మూడవ మంగళవారం తన పేరిట గోత్రనామాలతో ఎన్నో నెలలుగా అమ్మవారి సన్నిధిలో పూజలు జరుగుతున్నాయని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. విజయనగరం వచ్చి కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజును కలుసుకోవడం మర్చిపోలేని సంఘటన అని పేర్కొన్నారు. విజయనగరం అంటే నాకు ఎంతో ఇష్టమని, గాయకులు ఘంటసాల, సుశీలతో పాటు కళలు, సంగీతమన్న ఇష్టమేనని అన్నారు. విశాఖపట్నంలో ఆరేళ్లపాటు బీఫార్మసీ, ఎం ఫార్మసీ చదివానని కానీ విజయనగరం రాలేకపోయానని తెలిపారు .

### వేలకు వేల ఎకరాలు గుప్త దానాలు చేసిన కుటుంబం

రాష్ట్ర చరిత్రలోనే వేలకు వేల ఎకరాలను గుప్త దానం చేసిన చరిత్ర గజపతి రాజుల కుటుంబానిదని రఘురామకృష్ణం రాజు గుర్తు చేశారు. అంతటి దానాలు చేసిన కుటుంబంపై కూడా జగన్మోహన్ రెడ్డి కక్షతో వ్యవహరించారని, ఎంతోమంది గొప్ప వారిని అవమానించారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఢిల్లీతో సత్సంబంధాలు ఎంతో అవసరమని పేర్కొన్న ఆయన, ఒక క్రైసెస్‌ను అవకాశంగా మలుచుకున్నానని తెలిపారు.

ఢిల్లీ పెద్దలకు సత్ సంబంధాలు ఉన్నప్పటికీ, పార్లమెంటు టికెట్ ఎందుకు రాలేదని ప్రశ్నించవద్దన్న రఘురామకృష్ణంరాజు, దాని వెనుక సవాలక్ష కారణాలు ఉన్నాయని తెలిపారు. గత నాలుగు ఏళ్ళు జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యల వల్ల ఢిల్లీ కే పరిమితమైన నేను, సొంత నానమ్మ చనిపోతే రాలేకపోయానని, ఆమె సంవత్సరీకానికి కూడా హాజరు కాలేదని గుర్తు చేశారు. పోలీసుల ద్వారా నన్ను చంపించాలని జగన్మోహన్ రెడ్డి చూశారని, ఆ కేసుల నుంచి సుప్రీం కోర్టు ద్వారా నాకు బెయిల్ వచ్చి సరిగ్గా నేటికి మూడేళ్లని తెలిపారు.

ఈ విషయాన్ని మా న్యాయవాది గుర్తు చేశారని పేర్కొన్నారు. 2021 మే 14వ తేదీకి ముందు జగన్మోహన్ రెడ్డిలో మార్పు రావాలని కోరుకున్నానని, నాపై అన్యాయంగా కేసులు నమోదు చేసి, పోలీసుల ద్వారా హతమార్చాలని చూశాక జగన్మోహన్ రెడ్డిని



మార్చాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మే 14 వ తేదీ నా జన్మదినోత్సవం రోజు నన్ను చంపేస్తారని అనుకున్నాను. ఒక పెద్ద తాడు తీశారని దాన్ని నా మెడకు బిగిస్తారని భావించాను.

కానీ నా కాళ్లు కట్టేసి ముసుగు ధరించిన పోలీసులు చిత్రహింసలకు గురి చేశారు. అప్పుడే నేను మంగమ్మ శపథం వంటి శపథం చేశాను. నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నా శపథాన్ని నెరవేర్చారు. జగన్మోహన్ రెడ్డిలో మార్పు రాదని తెలిసి మార్చాలని నేను ఒక్కడినే కాదు ఎంతోమంది కోరుకున్నారని రఘురామ కృష్ణంరాజు అన్నారు.

### విశాఖకు రాజధాని రాకపోవడం పెద్ద రిలీఫ్

విశాఖపట్నానికి రాజధాని రాకపోవడం ఈ ప్రాంత ప్రజలకు పెద్ద రిలీఫ్ అని రఘురామకృష్ణం రాజు అన్నారు. ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉండిం దన్నారు. విశాఖకు రాజధాని అవసరం లేదన్న ఆయన ఇప్పుడు ఈ ప్రాంత ప్రజలు ఊపిరి తీసుకుంటున్నారన్నారు. అమరావతి నుంచి రాజధానిని తరలించాలని నిర్ణయించుకున్నందుకు అక్కడి ప్రజలు, విశాఖపట్నం రాజధానిగా ఏర్పాటు చేయాలని నిర్ణయించినందుకు ఇక్కడి ప్రజలు జగన్మోహన్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పారన్నారు.

ఈ రెండు ప్రాంతాలలో వైకాపాకు శృంగభంగం



తప్పదని, రాయలసీమ ప్రాంతంలో కొన్ని సీట్లు వస్తాయన్నారు. గొర్రె కసాయి వాడినే నమ్ముతుందన్నట్లుగా అక్కడి ప్రజలు వ్యవహరించారన్నారు . రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని, ఈనెల 14వ తేదీన వైకాపా మరణించిందన్న రఘురామ కృష్ణం రాజు, జూన్ 4వ తేదీన ఆ పార్టీకి పెద్దకర్మ నిర్వహించడం జరుగుతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

### మితభాషి అశోక్ గజపతిరాజు

కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు మిత భాషి అని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎన్ని వేధింపులకు గురిచేసిన ఇతరులకు చెప్పుకునే వారు కాదన్నారు. ఒకసారి నేను ఫోన్ చేసి, జగన్మోహన్ రెడ్డి ఆగడాలను న్యాయస్థానం దృష్టి తీసుకువెళ్దామని చెప్పిన ఆయన ఓపికతో వ్యవహరించారన్నారు. విజయనగర ప్రజలను, మాన్సాన్ ట్రస్టును జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ప్రత్యేకించి విజయసాయిరెడ్డి వ్యక్తిగతంగా ఎన్నో తప్పుడు పనులకు పాల్పడ్డారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

భగవంతుడు ఉన్నారని మంచి వాళ్లకు ఎప్పుడూ మంచే జరుగుతుందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఇంకా 13 రోజులు తరువాత, ఈ ప్రభుత్వం ఇంటికి పోక తప్పదు అన్నారు. అతిధి గజపతిరాజు, విష్ణుకుమార్ రాజు, ఉంగుటూరు జనసేన అభ్యర్థి ధర్మరాజు, నేను అసెంబ్లీలో అడుగు పెడతామని రఘురామ కృష్ణంరాజు ధీమా వ్యక్తం చేశారు.

# కొంతమంది పోలీస్ అధికారులు వైసీపీ నాయకులకు కొమ్ముకాస్తున్నారు

- క్రిమినల్ ఆస్పిరెన్స్ ఉన్న వ్యక్తులు పోలింగ్ కౌంటింగ్ ఏజెంట్లుగా ఉండకూడదనే నిబంధన ఎక్కడా లేదు
- కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా రాజనగరం ఆర్ వో సర్క్యులర్ జారీ చేశారు
- పోలింగ్ ఏజెంట్ల నియామకంపై ఆర్వోలకు ఈసీ సరైన గైడెన్స్ ఇవ్వాలి
- పోలింగ్ ముగిశాక కూడా వుగా సాగే విధంగా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి
- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

మంగళగిరి,మహానాడు:



కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా రాజనగరం ఆర్వో సర్క్యులర్ జారీ చేశారని, కౌంటింగ్ ఏజెంట్లకు క్రిమినల్ ఆస్పిరెన్స్ అవసరం లేదు కాబట్టి ఆర్వోలకు సరైన ఆదేశాలు ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరిన తెలుగుదేశం పార్టీ నేతలు. మంగళవారం మాజీ మంత్రి నక్కా ఆనందబాబు నేతృత్వంలోని తెదేపా బృందం అడిషనల్ సీఈవో కోటేశ్వరరావును కలిసి విజ్ఞప్తి చేశారు.

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ...."జూన్ 4న జరగబోయే కౌంటింగ్ ప్రక్రియలోని కొన్ని విషయాలపై ఎన్నికల సంఘంతొ చర్చించాం. ఎక్కడా లేని విధంగా కౌంటింగ్ ఏజెంట్ల లిస్టు ఇవ్వండని రాజానగరం రైటర్నింగ్ అధికారి సర్క్యులర్ జారీ చేశారు. గతంలో కూడా పోలింగ్ ఏజెంట్ల క్రిమినల్ ఆస్పిరెన్స్ ఇవ్వాలని ఆర్వో ఆదేశాలిస్తే మేము ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళ్ళాం.

అటువంటి రూల్ ఎన్నికల గైడ్ లైన్స్‌లో ఎక్కడా లేదని సీఈవో వివరణ ఇచ్చారు. పోలింగ్‌కి ఒక్క రోజు ముందు ఏజెంట్ల లిస్ట్ ప్రీసైడింగ్ ఆఫీసర్ కు ఇస్తే చాలు అని సర్క్యులర్ కూడా జారీ చేశారు. కానీ ఇప్పుడు కౌంటింగ్ ప్రక్రియలో కూడా ఆర్వోలు అదే అంశాన్ని తిరిగి తెర మీదకు తీసుకు వచ్చారు. అందుకే పోలింగ్ ఏజెంట్లను ఏ విధంగా అనుమతించరో అలానే కౌంటింగ్ ఏజెంట్ల అంశంలో కూడా సర్క్యులర్ జారీ చేయాలనీ ఈసీని కోరాం" అని తెలిపారు

### వైసీపీ గూండాలకు పోలీసులు ఏ విధంగా కొమ్ము కాసారో ప్రజలు గమనించారు....

ఇంకా కొంతమంది పోలీసు అధికారులు జగన్ రెడ్డికి తాబేదారులుగా పనిచేస్తున్నారు. గడిచిన ఐదేళ్లలో వేల మంది టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. ప్రభుత్వ తప్పిదలను ప్రశ్నించిన ప్రతి కార్యకర్తపై కేసు నమోదు చేశారు. కక్షపూరితంగా కొన్ని కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ లో వందల మంది పేర్లు నమోదు చేసి, అది చాలకుండా అదర్స్ అని పెట్టి కేసుని క్లోజ్ చేయకుండా హెూల్డ్ లో పెట్టారు.

అటువంటి కేసుల్లో ఏజెంట్లుగా ఉండే టిడిపి కార్యకర్తల పేర్లు ఎఫ్ఐఆర్ లో నమోదు చేయాలనే కుట్రను పన్నారు. కూటమి నేతలకు కార్యకర్తలకు ఏజెంట్లకు ఇబ్బందులు కలిగించాలని ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు కౌంటింగ్ ప్రక్రియలో కూడా అవే ఇబ్బందులు సృష్టించాలని చూస్తున్నారు. కాబట్టి కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం రాజానగరం ఆర్వో సర్క్యులర్ చేసిన ఆదేశాలు చెల్లదు.

పోలింగ్ రోజు నుంచి వైసిపి మోకలు ఎటువంటి అల్లర్లు, దాడులు చేశారో ప్రజలంతా గమనించారు. వైసిపి గుండాలకు కొంతమంది పోలీసులు ఏ విధంగా సహాయం చేశారో కూడా ప్రజలు చూశారు.

కాబట్టి కౌంటింగ్ ప్రక్రియ కూడా సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని అడిషనల్ సీఈవో ను కోరాం" అని ఆనంద్ బాబు తెలిపారు

ఎన్నికల సంఘాన్ని కలిసిన వారిలో నక్కా ఆనందబాబుతో పాటు ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టబత్తిన చిట్టిబాబు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, భాస్కర రావు, దామోదర్ రాజు తదితరులు ఉన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ బుధవారం 22, మే 2024



## అతిథుల్ని ఆకట్టుకున్న 'కన్నప్ప' టీజర్


డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' తెర మీదకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ దాదాపుగా పూర్తి కావొస్తుంది. రీసెంట్‌గానే బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ మీద కొన్ని సీన్లను చిత్రీకరించారు. ఆపై ప్రభాస్ మీద కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. కేన్స్ ఫెస్టివల్‌లో కన్నప్ప టీం సందడి చేసింది. మోహన్ బాబు, విష్ణు మంచు, ప్రభుదేవా వంటి వారు కన్నప్ప కోసం కేన్స్ ఫెస్టివల్‌కు వెళ్లారు. ఇక అక్కడే కన్నప్ప టీజర్‌ను అందరికీ పరిచయం చేశారు. కన్నప్ప టీజర్‌కు అక్కడి వారంతా ముగ్ధులయ్యారు.

ఇక కన్నప్ప టీజర్‌ను ఇండియన్ ప్రేక్షకులకు చూపించేందుకు ముహూర్తాన్ని ఫిక్స్ చేశారు. జూన్ 13న ఇండియా వైడ్‌గా కన్నప్ప టీజర్ విడుదల కానుంది. కానీ అంతకు ముందే తెలుగు ప్రేక్షకులకు కన్నప్ప టీజర్‌ను చూపించబోతున్నారు. మే 30న తెలుగులో కన్నప్ప టీజర్‌ను ముందుగా రిలీజ్ చేస్తామని విష్ణు మంచు ప్రకటించారు. ఈ మేరకు విష్ణు మంచు ఓ ట్వీట్ వేశారు. 'కేన్స్‌లో మా కన్నప్ప టీజర్‌ను అందరికీ చూపించాం. టీజర్‌ను చూసి అందరూ ప్రశంసించారు. ఇంటర్నేషనల్ డిస్ట్రిబ్యూటర్లు, అక్కడికి వచ్చిన ఇండియన్స్ కన్నప్ప టీజర్‌ను చూసి ముగ్ధులయ్యారు. ఆ రెస్పాన్స్ చూసిన తరువాత నాకు కలిగిన ఆనందం అంతా ఇంతా కాదు. మన ఇండియన్ ప్రేక్షకులకు జూన్ 13న టీజర్ చూపించబోతున్నాం. మే 30న తెలుగు టీజర్ ను హైద్రాబాద్‌లోని పాపులర్ థియేటర్‌లో ప్రదర్శించనున్నాం. మా కన్నప్పను సోషల్ మీడియాలో మొదటి నుంచి ప్రోత్సహిస్తున్న కొంత మంది సెలెక్టెడ్ ఆడియెన్స్‌కు ఆ టీజర్‌ను చూపిస్తాం. మా టీం వారిని సెలెక్ట్ చేస్తుంది.




## సురేష్ ప్రొడక్షన్స్ సెలబ్రేటింగ్ 60 గ్లోరియస్ ఇయర్స్

పద్మ భూషణ్, మూవీ మొఘల్, లెజెండరీ డాక్టర్ దగ్గుబాటి రామానాయుడు గారు స్థాపించిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ అరవై ఏళ్ల అద్భుత సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకొని వైభవోత్సవాలు జరుపుకుంటోంది.



భారతీయ చిత్ర పరిశ్రమలో అగ్రశ్రేణి నిర్మాణ సంస్థగా ప్రేక్షకుల మన్ననలని పొందిన సురేష్ ప్రొడక్షన్స్ 60 సంవత్సరాల సుదీర్ఘ సినీ ప్రస్థానంలో శతాధిక చిత్రాలను ప్రేక్షకులకందించి చరిత్ర సృష్టించింది. ఎన్నో అద్భుతమైన చిత్రాలని నిర్మించి ప్రేక్షకులని విశేషంగా అలరిస్తున్న సురేష్ ప్రొడక్షన్స్ అన్ని భారతీయ భాషల్లో సినిమాలు నిర్మించి సంస్థగా అరుదైన ఘనత సాధించింది. 1964లో ప్రారంభమై, ఎన్నో కల్ట్ క్లాసిక్ హిట్స్, మోడరన్ మాస్టర్ పీస్ చిత్రాలతో గత ఆరు దశాబ్దాలుగా ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ పంచుతోంది. సురేష్ ప్రొడక్షన్స్ 60ఏళ్ళు పూర్తి చేసుకుని వైభవోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా ఈ అద్భుతమైన సినీ ప్రయాణంలో భాగమైన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, ప్రేక్షకులకు, అభిమానులకు, మీడియాకు, ప్రతి ఒక్కరికీ నిర్మాణ సంస్థ కృతజ్ఞతలు తెలియజేసింది. రామానాయుడు గారి వారసత్వాన్ని ఆయన కుటుంబ సభ్యులు దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు.



## 'హరోం హర' జూన్ 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల

సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర' ప్రమోషన్స్ జోరందుకున్నాయి. ఆకట్టుకునే పాటలు, ఆసక్తిని రేకెత్తించే టీజర్, ప్రోమోలకు అద్భుతమైన స్పందనతో, సినిమాపై హ్యూజ్ హైప్ క్రియేట్ చేశాయి. సుధీర్ బాబు పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన మురుగన్ పాట, సునీల్‌తో అతని స్నేహాన్ని చూపించడం కూడా విశేషంగా ఆకట్టుకుంది. తాజాగా మేకర్స్ కొత్త విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ముందుగా మే 31న రిలీజ్ ప్లాన్ చేసిన ఈ సినిమా జూన్ 14కి షిఫ్ట్ చేశారు. చేతిలో తుపాకీతో ఉన్న సుధీర్ బాబు బ్రాండ్ న్యూ పవర్ ఫుల్ పోస్టర్ ద్వారా ఈ వార్తను మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జూన్ 14న నోటెడ్ సినిమా ఏదీ రానందున, హరోం హర సోలోగా విడుదల కానుంది. ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తున్నారు. మాళవిక శర్మ కథానాయికగా నటిస్తుండగా ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మించిన ఈ చిత్రం చిత్తూరు జిల్లా కుప్పం నేపథ్యంలో 1989లో జరిగిన పీరియాడికల్ ఫిల్మ్.

## ఘనంగా 'డర్టీ ఫెలో' ప్రీ రిలీజ్

ఈ నెల 24న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న డర్టీ ఫెలో ఇండియన్ నేవీలో పనిచేసిన సోల్జర్ శాంతి చంద్ర హీరోగా నటిస్తున్న సినిమా 'డర్టీ ఫెలో'. ఈ చిత్రంలో దీపిక సింగ్, సిమ్రితీ బతీజా, నిక్కిషా రంగ్ వాలా హీరోయిన్స్ గా కనిపించబోతున్నారు. 'డర్టీ ఫెలో' చిత్రాన్ని గుడూరు భద్రకాళీ సమర్పణలో రాజ్ ఇండియా ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై జి శాంతి బాబు నిర్మిస్తున్నారు. ఆడారి మూర్తి సాయి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 24న గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్ అవుతోంది. తాజాగా చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, హీరో సంపూర్ణేష్ బాబు గెస్ట్ లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ – శాంతి చంద్ర నాకు ఒక బ్రదర్ లాంటి వ్యక్తి. ఆయన మంచి వాడు. సినిమాకు డర్టీ ఫెలో టైటిల్ ఎందుకు పెట్టారని అడిగాను. ఈ సినిమాకు ఆ టైటిల్ తప్ప మరో ఛాయిస్ లేదని డైరెక్టర్ గారు చెప్పారు. సినిమా మీద ప్యాషన్ ఉన్న శాంతి చంద్ర అన్న హీరోగా ఈ మూవీ చేస్తుండటం సంతోషంగా ఉంది. డర్టీ ఫెలో సినిమా పాటలు, ట్రైలర్ చూశాను. మంచి కథతో వస్తున్న మూవీ ఇది. శాంతి చంద్ర అన్న తను కోరుకున్న అంశాలతో నచ్చిన విధంగా ఈ సినిమాను నిర్మించాడు. డాక్టర్ సతీష్ గారి మ్యూజిక్ సూపర్బ్ గా ఉంటుంది. డర్టీ ఫెలో సినిమా మంచి హిట్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు. దర్శకుడు ఆడారి మూర్తి సాయి మాట్లాడుతూ – డర్టీ ఫెలో సినిమాకు పనిచేసిన వాళ్లంతా ఒక కుటుంబంలా పనిచేశారు. మన ఇంట్లో వాళ్లను పొగడాల్సిన అవసరం లేదు. నేను చేసే రిక్వెస్ట్ ఒకటే. ఒకప్పుడు మన సినిమాలకు శతదినోత్సవాలు జరుపుకునేవాళ్లం. ఇప్పుడు రెండు రోజులకే సినిమా లైఫ్ ఫినిష్ అవుతూ జత దినోత్సవాలు జరుపుకునే పరిస్థితి వచ్చింది. టీవీ వచ్చాక



సినిమా పనైపోయింది అన్నారు. పైరసీ వచ్చాక ఇక సినిమా బతకలేదన్నారు. అయినా ఇండస్ట్రీ తట్టుకుని ముందడుగు వేస్తూ వచ్చింది. కానీ ఇప్పుడు పైరసీ కాదు ప్రైవసీ జబ్బు వచ్చింది.

## జూన్ 7న థియేటర్లో ఓసి

కౌండిన్య ప్రొడక్షన్స్ పై బీవీస్ నిర్మాతగా, విష్ణు బొంపెల్లి దర్శకత్వంలో హరీష్ బొంపెల్లి, మాన్య సలాడి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం ఓసి. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా సినిమాలోకి రావాలని కొంతమంది యువకుల కథే ఓసి. శరవేగంగా నిర్మాణాంతరపు పనులను పూర్తి చేసుకుంటున్న ఓసి.. జూన్ 7న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే విడుదలైన ఓసి టీజర్ విశేష ప్రేక్షకులను ఆకట్టుకుంది. చిత్ర పరిశ్రమలో స్టార్ల కొడుకులే హీరోలవుతారు అనే డైలాగ్స్




ప్రేక్షకులను ఆలోచింపజేసేలా చేస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో ఎలాంటి బ్యాగ్రౌండ్ లేని కుర్రాళ్ళు సినిమాలో రాణించారా లేదా అనేది తెలియాలంటే జూన్ 7 వరకు వేచి చూడాల్సిందే. మంచి నిర్మాణ విలువలతో, భారీ బడ్జెట్ తో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా ఓసి చిత్రాన్ని తెరకెక్కించినట్టు మేకర్స్ తెలిపారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా కథాకథను ఉంటుందని.. థియేటర్లో చూసే వీక్షకులను ఓసి కట్టిపడేస్తుందని చిత్ర యూనిట్ నమ్మకంగా ఉన్నారు. ఈ చిత్రానికి లక్ష్మీకిరణ్ కథ, సాయిరాం తుమ్మలపల్లి సినిమాటోగ్రఫీ అందించగా డాన్స్ మాస్టర్ సత్య కొరియోగ్రఫీ అందించగా, వంశీ ఎస్. అక్షర్ బ్యాండ్ సంగీతం సమకూరుస్తున్నారు. ఇంతకీ ఓసి అంటే ఏంటో చూడాలంటే జూన్ 7 వరకు వేచి ఉండాల్సిందే.

## ఎవరిని తప్పిస్తున్నారు..?

### బెంగళూరు రేవ్ పార్టీ వ్యవహారంలో ఏం జరుగుతుంది..?

కర్ణాటక రాజధాని బెంగళూరు నగరం శివారు ఎలక్ట్రానిక్ సిటీలోని ఫామ్‌హౌస్‌లో ఆదివారం రాత్రి జరిగిన రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. ఈ పార్టీలో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నట్టు పోలీసులు వెల్లడించారు. మొత్తం 100 మందికిపైగా అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 70 మంది యువకులు, 30 మంది యువతలు ఉన్నారని చెప్పారు. కానీ, ఈ సంఖ్య ఎక్కువే ఉంటుందని సమాచారం. హైదరాబాద్‌కు చెందిన వాసు అనే వ్యక్తి పుట్టినరోజు వేడుకల కోసం ఫామ్‌హౌస్‌ను బుక్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో అతడిపై కేసు నమోదుచేశారు.

ఈ రేవ్ పార్టీలో దొరికిన ప్రముఖుల పేర్లను ఎఫ్ఐఆర్‌లో పోలీసులు చేర్చలేదని తెలుస్తోంది. 100 నుంచి 150 మంది గుర్తు తెలియని వ్యక్తులను పట్టుకున్నామని వారు పేర్కొన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ పార్టీలో తెలుగు, తమిళ, కన్నడ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులతో పాటు వ్యాపార రాజకీయ ప్రముఖులు కూడా హాజరయ్యారు. పార్టీలో నిషేధిత డ్రగ్స్ 17 గ్రాముల ఎండీఎంఏతోపాటు గంజాయి, 20కి పైగా లగ్జరీ కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పార్టీకి హాజరైనవారి నుంచి రక్త నమూనాలను సేకరించి, పరీక్షలకు పంపారు. బెంగళూరు నగర క్రైమ్ విభాగం అదనపు కమిషనర్ చంద్రగుప్త మాట్లాడుతూ.. జీఆర్ ఫామ్ హౌస్‌లో ఆదివారం రాత్రి రేవ్ పార్టీ నిర్వహించారని, పార్టీలో డ్రగ్స్ వాడినట్టు ఆధారాలున్నాయని, 15 గ్రాముల ఎండీఎంఏ, కొకైన్, హైడ్రో గంజా ఆరు గ్రాముల చొప్పున స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అలాగే, హైదరాబాద్‌కు చెందిన వాసు, అరుణ్ అనే వ్యక్తులు పుట్టినరోజు వేడుకల పేరుతో పార్టీ నిర్వహించినట్టు పేర్కొన్నారు. 'సన్ సెట్–సన్ రైజ్ విక్టరీ' పేరుతో జరిగిన ఈ వేడుకల్లో వారి స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్టు చెప్పారు. పార్టీకి తెలుగు టీవీ ఆర్టిస్టులు, మోడల్స్ హాజరైనట్టు గుర్తించామని అన్నారు. వీరితో పాటు టెక్కీలు, 25 మంది యువతులు



హాజరయ్యారు. ఇప్పటి వరకూ ఈ కేసులో ఐదుగుర్ని అరెస్ట్ చేశారు. వీరిలో సిద్ధిఖీ, రణధీర్, రాజులను డ్రగ్స్ పెడ్లర్లుగా గుర్తించారు. పోలీసుల దాడి సమయంలో కొందరు డ్రగ్స్‌ను టాయ్‌లెట్‌లు, బాత్‌రూమ్‌లు ఇతర ప్రదేశాల్లో పడేసినట్లు గుర్తించామని కమిషనర్ చంద్రగుప్తా వివరించిన విషయం తెలిసిందే.

### వారంతా ఏమయ్యారు..?

కాగా, పార్టీలో స్వాధీనం చేసుకున్న ఓ కారుపై ఏపీకి చెందిన ఎమ్మెల్యే స్టిక్కర్ అతికించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తెలుగు సినీపరిశ్రమలో సహాయ నటి హేమ పేరు బయటకు రాగా.. తాను లేనని ఆమె వివరణ ఇచ్చారు. నటుడు శ్రీకాంత్ కూడా వివరణ ఇచ్చుకున్నారు. కానీ, ఈ పార్టీలో టాలీవుడ్కు చెందిన చాలా మంది ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. వారిని పోలీసులు దాచిపెడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. డ్రగ్స్ పార్టీ అంటే సినీ ఇండస్ట్రీ ప్రముఖులు ఉండటం ఇటీవల సాధారణమైంది. ఇప్పుడు బెంగళూరులో వారు చిక్కినా.. పోలీసులు దాచి పెడుతున్నట్లుగా టాక్. ఓ ప్రముఖ దర్శకుడి కుమారుడు కూడాఉన్నట్లు తెలుస్తున్నది.

### త్వరలో అనుష్క, విజయశాంతి ప్రధాన పాత్రల్లో

## మూవీ నిర్మిస్తున్నా...

**- నిర్మాత ఎస్ కే బషీద్**

అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి భారీ మెజార్టీతో గెలవబోతున్నానని తెలిపారు నిర్మాత ఎస్ కే బషీద్. 2007లో అల్లరి నరేష్, వేణు హీరోలుగా అల్లరే అల్లరి సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతగా తన ప్రస్థానం మొదలుపెట్టారు ఎస్ కే బషీద్. ఆ తర్వాత పలు చిత్రాలను నిర్మించారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి తాను వచ్చానని, అయితే అడుగడుగున ఇబ్బందులకు గురిచేశారని ఎస్ కే బషీద్ చెప్పారు. రాజకీయంగా తను ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు, తన కొత్త సినిమా విశేషాలను ఈ రోజు హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి తెలిపారు నిర్మాత ఎస్ కే బషీద్. నిర్మాత ఎస్ కే బషీద్ మాట్లాడుతూలి – నేను అల్లరే అల్లరి సినిమాతో నిర్మాతగా చిత్ర పరిశ్రమకు వచ్చాను. వ్యాపారవేత్తగా, నిర్మాతగా కొనసాగుతున్నాను. గతంలో దర్శకుడు సురేష్ కృష్ణకు



అడ్వాన్స్ ఇచ్చాను. ఆయన దర్శకత్వంలో విజయేంద్రప్రసాద్ గారి కథతో అనుష్క, విజయశాంతి ప్రధాన పాత్రల్లో ఓ సినిమాకు సన్నాహాలు చేసుకుంటున్నాను. ఇంకా వారితో నేరుగా సంప్రదింపులు జరపలేదు. డిస్కషన్స్ చేయబోతున్నాం. ఈ మూవీకి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తారు. ఒక పాట కంపోజిషన్ జరుగుతోంది. నా రాజకీయ ప్రయాణం గురించి చెప్పాలంటే వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఏపీ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్నాను. పార్టీ నన్ను గుర్తించి రాజంపేట పార్లమెంట్ సభ్యుడిగా టికెట్ ఇచ్చింది. నేను ప్రచారం చేసుకునేందుకు రాజంపేట వెళ్తే బీజేపీ నుంచి మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర రాజకీయ నాయకులు నన్ను చాలా ఇబ్బందులు గురి చేశారు అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144